

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 354 | హైదరాబాద్ | బుధవారం | 11-06-2025 | పేజీలు: 08


# తమ్మిడిహట్టి.. మరో శివాలయం!

దగాపడ్డ తెలంగాణ ప్రాంత ప్రాజెక్టులను చూసి కేసీఆర్ నోట నుంచి వచ్చిన మాట అక్షరసత్యం!

ఇందుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సజీవసాక్ష్యం

హైదరాబాద్ స్టేట్‌లో 20 లక్షల ఎకరాలు ఉంటే

ఆ తర్వాత 16 లక్షల ఎకరాలకే ప్రతిపాదనలు


112 టీఎంసీల నుంచి

90కి పడిపోయిన సామర్థ్యం

లోపభూయిష్ట ఒప్పందాలతో ఎగువన బరాజ్‌ల మీద బరాజ్‌లు కట్టిన మహారాష్ట్ర సర్కారు

ప్రవాహాల కట్టడితో ఎన్నడూ పూర్తిగా నిండని ప్రాజెక్టు

రివర్స్ పంపింగ్‌తో పునరుజ్జీవం పోసిన రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్



**హైదరాబాద్ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

'ఆంధ్రా ప్రాజెక్టులు వైష్ణవాలయాల లెక్క ఉంటే.. తెలంగాణ ప్రాజెక్టులేమో శివాలయాల లెక్క ఉన్నయి' శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) కట్టపై గుత్తా సుఖేందర్‌రెడ్డితో కొన్ని దశాబ్దాల కిందట ఉద్యమ నేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలివి! గోదావరి నది తెలంగాణలోకి ప్రవేశించిన తర్వాత స్వాగతం పలికే తోరణంలా ఉండే ప్రాజెక్టు ఎస్సారెస్పీ! పైగా సాగునీటి ప్రాజెక్టులు అంటే ఆధునిక దేవాలయాలు అన్న జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా దీనికి శిలాఫలకం పడింది. మరి అలాంటి బృహత్తర ప్రాజెక్టు దశాబ్దాల తరబడి ఆకుల్లేని మోడులా.. జలంలేని జలాశయంలా.. ఒక్కమాటలో చెప్పాలంటే ఆదరణ కరువైన శివాలయంలా ఎందుకు మారినట్టు? అసలు కేసీఆర్ వ్యాఖ్యల వెనుక చారిత్రక నేపథ్యం ఏంటిది? నాటి హైదరాబాద్ స్టేట్ ప్రతిపాదనల్లో 20 లక్షల ఎకరాలు.. నెహ్రూ శంకుస్థాపన సమయానికి 16 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఏర్పడ్డ ఎస్సారెస్పీకి ఆ దుస్థితి రావడానికి కారణమేంది? ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు రీ డిజైనింగ్‌లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అనుభవం ఒక గుణపాఠంగా ఎందుకు మారింది? కాళేశ్వరం ప్రాజెక్టుతో పునరుజ్జీవనం కల్పిస్తే తప్ప ఎస్సారెస్పీ తన

...మిగతా 2వ పేజీలో

# మరోసారి కేసీఆర్, హరీష్ రావు భేటీ..

నేడు కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరుకానున్న కేసీఆర్

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చే యోచనలో కేసీఆర్

ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా



2

ఆగస్టు 14 లోపు ఇంజినీరింగ్ తరగతులను ప్రారంభిస్తాం..

# డబ్బులు వృథా చేసుకోవద్దు!

జులై మొదటి వారంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

ఆగస్టు 14 లోపు ఇంజినీరింగ్ తరగతుల ప్రారంభం

4 ఇన్‌స్టిట్యూషన్స్ అనుమతి లేకుండా నడుపుతున్నారు

బి కేటగిరి సీట్ల కోసం డబ్బులు వృథా చేసుకోవద్దు



2

# ఢిల్లీకి ఉత్తమ్ కుమార్ రెడ్డి! అధిష్ఠానం నుంచి పిలుపు..

రెండు రోజులుగా ఢిల్లీలోసీఎం రేవంత్ రెడ్డి

అధిష్ఠానం నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పిలుపు

ఉత్తమ్‌తో పాటు ఆయన సతీమణి ఎమ్మెల్యే పద్మావతి

రాష్ట్ర కేబినెట్‌లో కీలకమార్పులు



3



కెనడాకు వెళ్తూ, సైప్రస్‌లో

## ఆగనున్న మోడీ.. టర్కీకి బిగ్ మెసేజ్..

జీ7 కోసం కెనడాకు వెళ్లనున్న మోడీ..

మార్గం మధ్యలో సైప్రస్‌లో ఆగే అవకాశం..

టర్కీకి బిగ్ మెసేజ్ పంపిస్తున్న భారత్..

3

## హనీమూన్ మర్డర్ కేసులో సంచలన విషయాలు..

భర్తని చంపి సోనమ్ ఎలా తప్పించుకుంది.. పోలీసులకు ఎక్కడ అనుమానం వచ్చింది..?

భార్య సోనమ్ పక్కా ప్లాన్ చేసి భర్త రాజా రఘువంశీని హత్య చేయించింది..

జంట ఫోటోలు దిగకపోవడం, సోషల్ మీడియాలో పోస్ట్‌లు లేకపోవడంతో అనుమానం..



3

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్..

కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు!

బస్ భవన్ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆందోళన

బస్ పాస్ ఛార్జీలను తగ్గించాలని కవిత డిమాండ్

బస్ భవన్ గేటు వద్ద కవితను అడ్డుకున్న పోలీసులు

కవిత, జాగృతి కార్యకర్తలను వాహనాల్లో తరలించిన పోలీసులు



2

# మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల్లో చూపిస్తున్నాం

తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది

పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు

భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో పెట్టుబడులు తీసుకొస్తాం



3

ఆగస్టు 14 లోపు ఇంజినీరింగ్ తరగతులను ప్రారంభిస్తాం..

# డబ్బులు వృథా చేసుకోవద్దు!

- జులై మొదటి వారంలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్
- ఆగస్టు 14 లోపు ఇంజినీరింగ్ తరగతుల ప్రారంభం
- 4 ఇన్‌స్టిట్యూషన్స్ అనుమతి లేకుండా నడుపుతున్నారు
- బి కేటగిరి సీట్‌ల కోసం డబ్బులు వృథా చేసుకోవద్దు



**హైదరాబాద్ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

జులై మొదటి వారంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టా రెడ్డి తెలిపారు. ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌ను వీలైనంత త్వరగా పూర్తిచేసి ఆగస్టు 14 లోపు తరగతులను ప్రారంభిస్తాం అని స్పష్టం చేశారు. జేఈఈ కౌన్సెలింగ్ కాకుండా రాష్ట్రంలో కౌన్సెలింగ్ చేపట్టలేమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 4 విద్యాసంస్థలు అనుమతి లేకుండా నడుపుతున్నారని, వాటికి లీగల్ నోటీస్‌లు ఇచ్చామని చెప్పారు. విద్యార్థులు, తల్లితండ్రులకు కౌన్సెలింగ్‌కి సమయం ఉంది కాబట్టి.. కళాశాలల గురించి తెలుసుకోవాలని బాలకిష్టా రెడ్డి సూచించారు.

'జులై మొదటి వారంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ మొదలవుతుంది. ఆగస్టు 14 లోపు ఇంజినీరింగ్ తరగతులను ప్రారంభిస్తాం. జేఈఈ కౌన్సెలింగ్ కాకుండా రాష్ట్రంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ చేపట్టలేము. చాలా మంది విద్యార్థులు అన్ ఆథరైజ్డ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో చేరుతున్నారని మా దృష్టికి వచ్చింది. 4 ఇన్‌స్టిట్యూషన్స్ (నెక్స్ట్ వేవ్, బైట్ ఎక్స్ఎల్ టెక్ ఎడ్, లీప్ స్టార్ట్, ఇంటెల్లిపాత్) అనుమతి లేకుండా నడుపుతున్నారు. ఆ ఇన్‌స్టిట్యూషన్స్‌కి లీగల్ నోటీసులు ఇచ్చాం. వివరణ కోసం జూన్ 13వ తేదీ వరకు ఇన్‌స్టిట్యూషన్స్‌కి సమయం ఇచ్చాము. విద్యార్థులు, తల్లితండ్రులకు కౌన్సెలింగ్‌కి సమయం ఉంది కాబట్టి.. కళాశాలల గురించి పూర్తి డీటెయిల్స్ తెలుసుకోవాలి' అని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టా రెడ్డి సూచించారు.

'బి కేటగిరి సీట్‌లపై ఇంకా స్పష్టత రాలేదు. బి కేటగిరి సీట్‌ల అంశం ప్రభుత్వం వద్ద ఉంది. తల్లితండ్రులు అనవసరంగా బి కేటగిరి సీట్‌ల కోసం డబ్బులు వృథా చేసుకోవద్దు. డీమ్డ్ వర్సిటీల అంశం కోర్టులో ఉంది. తెలంగాణ హైయర్ ఎడ్యుకేషన్ రిఫార్మ్స్ బిల్ తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డిని మేం అడుగుతున్నాం. కోచింగ్ సెంటర్‌లపై పర్యవేక్షణ కోసం చర్యలు తీసుకుంటాం. కోచింగ్ సెంటర్‌లపై మీద మానిటరింగ్ తప్పనిసరిగా ఉండాలి' అని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టా రెడ్డి పేర్కొన్నారు.

# మరోసారి కేసీఆర్, హరీష్ రావు భేటీ..

- నేడు కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరుకానున్న కేసీఆర్
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చే యోచనలో కేసీఆర్
- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా

**హైదరాబాద్ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి భేటీ అయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరుగుతోంది. రేపు కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చిస్తున్నారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారట. హరీష్ రావుతో పాటు ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు.

సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. నేడు మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు రేపు కేసీఆర్ హాజరుకావాల్సి ఉంది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది.



# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్..

- కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు!
- బస్ భవన్ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆందోళన
- బస్ పాస్ ఛార్జీలను తగ్గించాలని కవిత డిమాండ్
- బస్ భవన్ గేటు వద్ద కవితను అడ్డుకున్న పోలీసులు
- కవిత, జాగృతి కార్యకర్తలను వాహనాల్లో తరలించిన పోలీసులు



**హైదరాబాద్ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

పెంచిన బస్ పాస్ ఛార్జీలను తగ్గించాలని బస్ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న ఎమ్మెల్సీ కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. బస్ పాస్ ఛార్జీలను తగ్గించాలని బస్ భవన్ గేటు ముందు రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన కవితతో పాటు జాగృతి కార్యకర్తలను పోలీసులు వాహనాల్లో తరలించారు. ఎమ్మెల్సీ కవితను కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రస్తుతం బస్ భవన్ వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి.

బస్ పాస్ ఛార్జీలను పెంచినట్లు ఆర్టీసీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలను గత మూడేళ్లుగా పెంచలేదని, పెరిగిన ఖర్చుల కారణంగా ఇప్పుడు అన్ని రకాల పాస్‌ల ఛార్జీలను పెంచుతున్నట్లు పేర్కొంది. సాధారణ ప్రజలతో పాటు స్టూడెంట్ పాస్ ధరలను పెంచింది. తెలంగాణ ఆర్టీసీ 20 శాతానికి పైగా బస్ పాస్ రేట్లను పెంచింది. రూ.1,150 ఉన్న ఆర్డినరీ పాస్ ధర రూ.1,400కు పెరగగా.. రూ.1,300 ఉన్న మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్ ధర రూ.1,600కు పెరిగింది. లనే రూ.1,450 ఉన్న మెట్రో డీలక్స్ పాస్ ధర రూ.1,800కు పెరిగింది.

బస్ పాస్ ఛార్జీల పెంపుకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ కవిత ఈరోజు బస్ భవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈరోజు జాగృతి కార్యకర్తలు పెద్ద ఎత్తున బస్ భవన్ చేరుకున్నారు. బస్ భవన్ గేటు ముందు రహదారిపై బైఠాయించిన కవిత నిరసన వ్యక్తం చేశారు. బస్ పాస్ ఛార్జీలను తగ్గించాలి అంటూ నినాదాలు చేశారు. బస్ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న కవితను పోలీసులు అరెస్ట్ చేసి.. కంచన్ బాగ్ స్టేషన్‌కు తరలించారు.

# తమ్మిడిహట్టి.. మరో శివాలయం!

మొదటిపేజీ తరువాయి

లక్ష్యాన్ని ఎందుకు చేరుకోలేకపోయింది? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే.. తమ్మిడిహట్టి! కేసీఆర్ ప్రభుత్వం తమ్మిడిహట్టి బరాజ్‌ను నిర్మించి ప్రాణహిత జలాలను మళ్లించినట్టయితే తెలంగాణ సాగునీటి రంగంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులా, ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు మరో శివాలయంలా చరిత్ర పుటల్లో నిలిచేది. రాష్ట్ర రైతాంగానికి గుదిబండలా తయారయ్యేది. ఇది నిజం.. ఒక్కసారి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు చారిత్రక నేపథ్యాన్ని చూస్తే తమ్మిడిహట్టి మరో శివాలయం అనేది అక్షర సత్యమని బోధపడుతుంది.



**లోపభూయిష్ట ఒప్పందాలకు సాక్షిభూతం ఎస్సారెస్పీ**

హైదరాబాద్ స్టేట్‌లోనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు రూపుదిద్దుకున్నాయి. వాస్తవంగా 330 టీఎంసీల గోదావరి జలాలతో 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనేది అప్పటి ప్రతిపాదన. కానీ 1956లో ఏపీ ఏర్పాటుతో ఈ ప్రాజెక్టు అనేక మలుపులు తిరిగింది. చివరికి 1963లో అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. అనంతరం పుష్కర కాలానికి అంటే 1975, అక్టోబర్ 6న ఎస్సారెస్పీ కోసం మహారాష్ట్రతో అంతర్రాష్ట్ర ఒప్పందం చేసుకున్నారు. ఇందులో ప్రధానంగా మహారాష్ట్రలో అప్పటివరకు 79 టీఎంసీల మేర ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు చేపడుతున్నారని, వీటికి అదనంగా 60 టీఎంసీల మేర కొత్త ప్రాజెక్టులు కట్టుకోవచ్చని పొందుపర్చారు. 75 శాతం డిపెండబులిటీపై శ్రీరాంసాగర్ వద్ద సుమారు 156 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని, ఈ క్రమంలో 112 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో జలాశయాన్ని నిర్మించి, 196 టీఎంసీలను వినియోగించుకునేలా డిజైన్ చేశారు.

తద్వారా 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్టు డీపీఆర్‌లో పొందుపర్చారు. గోదావరి నది మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి ప్రవేశించిన తర్వాత 764వ కిలోమీటరు వద్ద 1091 అడుగుల ఎఫ్ఆర్ఎల్‌తో 112 టీఎంసీల సామర్థ్యంతో ఎస్సారెస్పీ రిజర్వాయర్ నిర్మించారు. ఎస్సారెస్పీ స్టేజీ1 కింద నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో 9.69 లక్షల ఎకరాలకు నీళ్లందించేందుకు పనులు చేపట్టారు. కానీ అంతర్రాష్ట్ర ఒప్పందం జరిగిన ఆరేడు సంవత్సరాల్లోనే మహారాష్ట్ర ఆన్‌గోయింగ్ ప్రాజెక్టు సామర్థ్యం 79 టీఎంసీల నుంచి 102 టీఎంసీలకు పెరిగింది. అంటే ఎస్సారెస్పీ వద్ద నీటి లభ్యతలో 23 టీఎంసీల కోత పడినట్టయింది. కానీ ఈ విషయాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదు.

**వరుస బరాజ్‌లతో గోదావరి 'మహా' అడ్డుకట్ట**

మహారాష్ట్ర కేవలం బాబ్లీతోనే ఆగలేదు.. శ్రీరాంసాగర్‌పై చేసుకున్న ఒప్పందంలో ఎలాగూ 60 టీఎంసీలతో కొత్త ప్రాజెక్టులు కట్టుకోవచ్చని ఉన్నందున విష్ణుపురి (సింధ్‌పానే), పూర్ణ, మానేరు, లెండి వ్యాలీల్లో ఇబ్బడిముబ్బడిగా ప్రాజెక్టులు నిర్మించింది. వరుస బరాజ్‌లతో గోదావరి జలాలను బంధించింది. ప్రధాన నదిపై ఆపెగావ్, హిర్వాపురో, జోగులాదేవి, మంగ్రూల్, రాజాటక్లీ, లోనీసాంగ్లీ, దాలెగావ్, ముదుగల్, ములీ, డిగ్రాస్, విష్ణుపురి, దేవాపూర్, బాబ్లీ.. ఇలా ఇబ్బడిముబ్బడిగా ప్రాజెక్టులు నిర్మించింది.

దీంతో ఎస్సారెస్పీకి నీటి లభ్యతలో భారీ కోత పడటమే కాకుండా వరద రోజులు భారీ ఎత్తున పడిపోయాయి. అందుకే ఇప్పటికీ శ్రీరాంసాగర్ జలాశయానికి వరదలు రోజుల వ్యవధికే పరిమితమై జలాశయం నిండగానే దిగువకు వదలిపెట్టడం తప్పని పరిస్థితి అయ్యింది. ఆపై వచ్చే మోస్తరు వరదలు ఎగువన మహారాష్ట్ర ప్రాజెక్టులకే పరిమితమవుతున్నాయి. ఒప్పందం.. ప్రాజెక్టు డిజైన్ సమయంలో అప్రమత్తంగా లేకపోవడంతో జరిగిన చారిత్రక నష్టాన్ని పూడ్చుకునేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బాబ్లీపై సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. ఎట్టకేలకు సుప్రీం జూన్ నుంచి అక్టోబర్ వరకు గేట్లు ఎత్తి ఉంచాలని (తొలుత వచ్చే వరద దిగువకు వచ్చేందుకు) ఆపై నవంబర్ నుంచి గేట్లు మూసివేయాలని ఆదేశించింది. అందుకే అక్టోబర్ తర్వాత ఎస్సారెస్పీకి వరద అనేది దాదాపుగా రావడం లేదు.

**శివాలయంలా ఎస్సారెస్పీ**

లోపభూయిష్టమైన అంతర్ రాష్ట్ర ఒప్పందం.. డిజైన్ లోపాలు.. నీటి లభ్యతను లెక్క గట్టడంలో విఫలం.. చివరికి పనులను దశాబ్దాల పాటు కొనసాగించడం.. ఇదీ ఎస్సారెస్పీపై కాంగ్రెస్ ప్రభుత్వాల తీరు! దాని ఫలితంగానే ఎస్సారెస్పీ ఒక శివాలయంగా తయారైంది. కానీ ఇవేవీ పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సారెస్పీ రెండో దశ కింద 284 కిలోమీటర్ల కాకతీయ కాలువను 346 కిలోమీటర్లకు పొడగించింది. దీని ద్వారా వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో 4.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించింది. రెండో దశ పనులు తెలంగాణ ఏర్పడేనాటికి కూడా పూర్తవలేదు. పైగా రెండో దశ పనులు పూర్తి కాకముందే మొదటి దశలో నిర్మించిన కాకతీయ కాల్వ శిథిలావస్థకు చేరింది.

అందుకే శ్రీరాంసాగర్ రెండు దశల్లో 14 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలని ఉన్నా ఏ సంవత్సరం కూడా నాలుగైదు లక్షల ఎకరాలకు మించి సాగయిన దాఖలాల్లేవు. అందుకే ఎస్సారెస్పీ డిజైన్‌లో నీటి వినియోగం 196 టీఎంసీలుగా ఉన్నా ఏ ఒక్క సంవత్సరంలోనూ వినియోగం 120130 టీఎంసీలకు మించలేదు. చివరికి కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ఎస్సారెస్పీకి పునరుజ్జీవనం పోసింది. దాని ఫలితంగానే 2019 నుంచి ఇప్పటిదాకా ఎస్సారెస్పీ కింద ఉన్న 14 లక్షల డిజైన్ ఆయకట్టుతో పాటు గ్యాప్, కొత్త ఆయకట్టు కలుపుకొని 20 లక్షల ఎకరాల దాకా సాగులోకి వచ్చింది.

**కల్వకుర్తినీ భ్రష్టుపట్టించిన కాంగ్రెస్**

పాత పాలమూరు జిల్లాలోని కల్వకుర్తి ప్రాజెక్టును చూడండి.. ఇప్పుడు ఐదు లక్షల ఎకరాల ఆయకట్టు దానిపై ఆధారపడి ఉన్నది. కానీ జలయజ్ఞంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన రిజర్వాయర్ల సామర్థ్యం ఎంతో తెలుసా?! కేవలం 3.8 టీఎంసీలు! పైగా ప్రాజెక్టులో ఉన్న ఐదు మోటర్లతో 4 వేల క్యూసెక్కులను ఎత్తిపోయొచ్చు. కానీ ప్రధాన కాల్వ ప్రవాహ సామర్థ్యం 3200 క్యూసెక్కులే! ఇలా చెప్పుకుంటూ పోతే జూరాల, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, భీమా అన్ని ప్రాజెక్టుల డిజైన్లు లోపభూయిష్టమే! అందుకే కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎస్సారెస్పీకి ఎలా పునరుజ్జీవనం కల్పించారో కల్వకుర్తి ప్రాజెక్టు ఆయకట్టుకు పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా జీవం పోసేందుకు కేసీఆర్ ప్రభుత్వం రీడిజైనింగ్ చేసింది. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టులో అన్ని రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం కేవలం 11.4 టీఎంసీలు! ఇంత తక్కువ నిల్వతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు ఎలా అందిస్తారని కేంద్ర జల సంఘమే ప్రశ్నించింది. డిజైన్‌లోనే లోపమున్నదని, రిజర్వాయర్ల సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించింది. గత అనుభవాలు, కేంద్ర జల సంఘం సూచనల మేరకు కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరంలో నిల్వ సామర్థ్యాన్ని ఏకంగా 141 టీఎంసీలకు పెంచింది. కానీ దీన్ని కూడా కాంగ్రెస్ నేతలు తప్పుబడుతున్నారు. ప్రాణహితచేవెళ్లలో లెక్కనే నిల్వ సామర్థ్యం 11.4 టీఎంసీలు ఉంచకుండా ఎందుకు పెంచారు? దాని వల్లనే కాళేశ్వరం ప్రాజెక్టులో అంచనా వ్యయం పెరిగింది కదా?! అని తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్టుగా వాదిస్తున్నారు. 'తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల్లో సమైక్య పాలకులు అవలంబించిన ఆ విధానమే సరైనదనేది ఇప్పటికీ తెలంగాణ కాంగ్రెస్ నేతల మెదళ్లలో నాటుకుపోయింది. ఏడాదిన్నరగా వాళ్ల పాలన తీరు కూడా అలాగే ఉన్నది.

కొసమెరుపు: మేడిగడ్డ బరాజ్ పునరుద్ధరణలో నిన్నటిదాకా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ ఎన్డీఎస్ఏ ఏది చెప్తే అది వింటాం అన్నారు. అంటే తమ నిర్ణయాలకు ఎన్డీఎస్ఏనే ప్రామాణికమని స్పష్టం చేశారు. వాస్తవానికి కేంద్ర జల సంఘంలో ఎన్డీఎస్ఏ ఒక విభాగం. 2015లో కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర జల సంఘం చెప్పినట్టే విన్నది. ఆ మేరకు రీ డిజైనింగ్‌తో నీటి లభ్యతలేని తమ్మిడిహట్టిని మార్చింది.. రిజర్వాయర్ల సామర్థ్యాన్ని పెంచుకున్నది. అలాంటప్పుడు ఎన్డీఎస్ఏ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రామాణికమైనప్పుడు సీడబ్ల్యూసీ సూచనలు అప్పట్లో కేసీఆర్ ప్రభుత్వానికి ప్రామాణికం కావా? రాజకీయ డ్రామాలో ఈ లాజిక్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా మిస్ మిస్సయింది?

**కీలక అంశాన్ని వదిలి కాంగ్రెస్ వాదనలు**

'తమ్మిడిహట్టి వద్ద 165 టీఎంసీంల నీటి లభ్యత ఉన్నది. అక్కడ నీళ్లు లేవనడం అంతా అబద్ధం. కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టారు' అంటూ ఇప్పటికీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వాదిస్తున్నది. ప్రధానంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పదేపదే తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత ఉన్నందున ఆ ప్రాజెక్టును చేపట్టి తీరుతామంటూ సవాళ్లు విసురుగుతున్నారు.

**'ప్రాణహిత-చేవెళ్ల'లోనూ అవే లోపాలు**

ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా ఉమ్మడి ఏపీలోని కాంగ్రెస్ ప్రభుత్వం తమ్మిడిహట్టి వద్ద 165 టీఎంసీల నీటి లభ్యతను లెక్కించింది. దాని ప్రకారమే కేంద్ర జల సంఘానికి డీపీఆర్ సమర్పించింది. కానీ 2015 మార్చిలో కేంద్ర జల సంఘం తెలంగాణ ప్రభుత్వానికి పంపిన లేఖలో తమ్మిడిహట్టి వద్ద 165 టీఎంసీల నీటి లభ్యత నిజమేనని పేర్కొన్నారు. కానీ అందులో మహారాష్ట్రకు హక్కుభుక్తంగా బచావత్ ట్రిబ్యునల్ చేసిన కేటాయింపుల్లోని 63 టీఎంసీలు కూడా కలిసి ఉన్నాయని స్పష్టం చేశారు. అంటే తదుపరి ఏక్షణంలోనైనా మహారాష్ట్ర 63 టీఎంసీలను అంచెలంచెలుగా వాడుకునే అవకాశం ఉండటమే కాదు.. ట్రిబ్యునల్ కేటాయింపు జరిగినా వాడుకునే అధికారం ఉన్నదని హెచ్చరించారు. ఆ మేరకు తమ్మిడిహట్టి దగ్గర నీటి లభ్యతలో కోత పడి 102 టీఎంసీలే తేలిందని ముమ్మందు జరిగే ముప్పును సూచించింది.

సరిగ్గా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయంలో కూడా మహారాష్ట్రతో ఇదే అనుభవం ఎదురైంది. లోపభూయిష్టమైన ఒప్పందాన్ని ఆసరాగా చేసుకొని ఉమ్మడి ఏపీ వెసులుబాటు కల్పించిన 60 టీఎంసీల కంటే ఎక్కువ సామర్థ్యంతోనే ప్రాజెక్టులను నిర్మించుకున్నది. తమ్మిడిహట్టి విషయంలోనూ అదే తప్పును చేయడమంటే తెలంగాణ సాధించుకున్న ఫలితమేముంటుంది? అందుకే ఎస్సారెస్పీ ఒక గుణపాఠంగానే కేసీఆర్ ప్రభుత్వం.. కేంద్ర జల సంఘం హెచ్చరికతో తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు బరాజ్‌ను మార్చాల్సి వచ్చింది. ఇదేకాదు.. నిజాంసాగర్, సింగూరులాంటి ప్రాజెక్టులు కూడా ఇదే కోవలోకి వస్తాయి. ఏండ్ల తరబడి ఆ ప్రాజెక్టులు వట్టిపోవడానికి కారణం కూడా ఎగువ రాష్ట్రాలు నిర్మించిన ప్రాజెక్టులతో డిజైన్ సమయంలో లెక్కించిన నీటి లభ్యతకు భారీ గండి పడటమే! ఇవన్నీ విస్మరించి కేసీఆర్ ప్రభుత్వం తమ్మిడిహట్టి వద్దనే బరాజ్ నిర్మించి ఉంటే తెలంగాణ రైతుల భవిష్యత్తు మహారాష్ట్ర దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండేది.



నిజమే.. 2015 వరకు తమ్మిడిహట్టి దగ్గర 165 టీఎంసీల నీటి లభ్యత ఉన్నదని అప్పట్లోనే కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) తన లేఖలోనే తేల్చి చెప్పింది. ఇందులో ఎవరికీ సందేహం లేదు. కానీ అదే లేఖలో అత్యంత కీలకమైన హెచ్చరిక కూడా ఉన్నది. దానికి ఉత్తమ్ సహా ప్రభుత్వ పెద్దలెవరూ ఉద్దేశపూర్వకంగానే ప్రాధాన్యత కల్పించడం లేదు. ఎందుకంటే అలాంటి కీలక అంశాన్ని విస్మరించి సాగునీటి ప్రాజెక్టులను నిర్మించడం కాంగ్రెస్‌కు అలవాటు.. తెలంగాణకు గ్రహపాటు అని చరిత్ర చెప్తున్నది. అందుకు నిలువెత్తు నిదర్శనమే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు!

**నానాటికీ పడిపోయిన శ్రీరాంసాగర్ నిల్వ సామర్థ్యం**

మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు.. ఎస్సారెస్పీ నీటి లభ్యతలోనే భారీ కోత పడటం ఒక వంతైతే రిజర్వాయర్ సామర్థ్యం కూడా గణనీయంగా పడిపోవడం ఇంకో వంతు! ఇందుకు డిజైన్ లోపమే కారణమని సాగునీటి రంగ నిపుణులు చెప్తున్నారు. 1970లో ఎస్సారెస్పీ జలాశయంలో నీళ్లు నిల్వ చేయడం మొదలుపెట్టి.. 1984లో క్రస్ట్ గేట్లు ఏర్పాటు చేశారు. అంటే ప్రాజెక్టు శంకుస్థాపన జరిగిన రెండు దశాబ్దాల తర్వాత ఎస్సారెస్పీని నింపారు. ఆతర్వాత 1994లో ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ల్యాబొరేటరీస్ (ఏపీఈఆర్ఎల్) హైడ్రోగ్రాఫిక్ సర్వే చేయగా ఎస్సారెస్పీ నీటి నిల్వ సామర్థ్యం 112 టీఎంసీల నుంచి 90.30 టీఎంసీలకు పడిపోయినట్టుగా తేలింది. 2013 డిసెంబర్ - 2014 జనవరిల్లో అధునాతనమైన ఇంటిగ్రేటెడ్ బోట్ మౌంటెడ్ బాతిమెట్రిక్ సర్వే (ఐబీఎస్) విధానంతో హైడ్రోగ్రాఫిక్ సర్వే నిర్వహించగా రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం ఏకంగా 80.104 టీఎంసీలకు పడిపోయినట్టుగా తేలింది. అంటే వాస్తవ సామర్థ్యం 102 టీఎంసీల నుంచి 80.104 టీఎంసీలకు... 31.912 టీఎంసీలు (28.48 శాతం) తగ్గినట్టు గుర్తించారు.

**లొసుగులతో జాడిచ్చి కొట్టిన మహారాష్ట్ర**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టుపై మహారాష్ట్రతో జరిగిన అంతర్రాష్ట్ర ఒప్పందంలో ఎఫ్ఆర్ఎల్‌ను 1091 అడుగులుగా పొందుపర్చారు. ఆ మేరకు మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూభాగంలో ఉన్న డ్యాంలు, రోడ్లు ఇతరాలన్నింటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది. కానీ మహారాష్ట్ర తన ముంపు భాగంలో ఎంత నీరు వినియోగించుకోవాలనే కీలకమైన అంశాన్ని ఒప్పందంలో పొందుపర్చలేదు. అదే పోలవరం ప్రాజెక్టు ఒప్పందాన్ని పరిశీలిస్తే 1978, డిసెంబర్ 15న ఒడిశాతో జరిగిన అంతర్‌రాష్ట్ర ఒప్పందంలో ఎలాంటి వ్యయం లేకుండా ఒడిశా ఐదు టీఎంసీలు, 1978, ఆగస్టు 7న మధ్యప్రదేశ్‌తో చేసుకున్నపుడు ఎలాంటి వ్యయం లేకుండానే ఆ రాష్ట్రం (ఇప్పుడు ఛత్తీస్‌గఢ్) 1.5 టీఎంసీల నీటిని లిఫ్టు చేసుకోవచ్చని స్పష్టంగా పొందుపర్చారు. తద్వారా ముంపు ప్రాంతంలో ఆయా రాష్ట్రాలు అంతమేర మాత్రమే నీటిని వినియోగించుకుంటాయి. కానీ ఎస్సారెస్పీకి సంబంధించి మహారాష్ట్ర ఒప్పందంలో ఆ విషయం లేకపోవడంతో మహారాష్ట్ర తన ఇష్టానుసారంగా ప్రాజెక్టులు నిర్మించుకునేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టయింది. అందుకే ఏకంగా శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ఎఫ్ఆర్ఎల్‌లోనే బాబ్లీ ప్రాజెక్టును నిర్మించింది. ఇదేమంటే ముంపునకు అంగీకరించామేగానీ తమ భూభాగాన్ని తాము వినియోగించుకునే స్వేచ్ఛ ఒప్పందంలో ఉన్నది కదా! పైగా ఇంత మొత్తం నీళ్లు వాడుకోవాలనేది ఒప్పందంలో లేదు కదా! అని మహారాష్ట్ర ఎదురు ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది.

# మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల్లో చూపిస్తున్నాం

- తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది
- పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు
- భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో పెట్టుబడులు తీసుకొస్తాం



**హైదరాబాద్ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది.13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100 కోట్లు, 5 వేల మందికి ఉపాధి కలగనుంది. సాంకేతిక పరమైన కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం పెట్టుబడి దారులకు సహకారం అందిస్తుంది. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి అడుగు నుంచే విమర్శలు చేస్తున్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్. తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్ట్రబ్ చేయొద్దు. భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో పెట్టుబడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

# హనీమూన్ మర్డర్ కేసులో సంచలన విషయాలు..

- భర్తని చంపి సోనమ్ ఎలా తప్పించుకుంది.. పోలీసులకు ఎక్కడ అనుమానం వచ్చింది..?
- భార్య సోనమ్ పక్కా ప్లాన్ చేసి భర్త రాజా రఘువంశీని హత్య చేయించింది..
- జంట ఫోటోలు దిగకపోవడం, సోషల్ మీడియాలో పోస్ట్‌లు లేకపోవడంతో అనుమానం..

**మేఘాలయ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

హనీమూన్ మర్డర్ కేసు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. పెళ్లయిన కొన్ని రోజులకు భర్తతో కలిసి మేఘాలయ హనీమూన్‌కి వెళ్లిన భార్య, అతడిని దారుణంగా హత్య చేయించింది. రాజా రఘువంశీని, అతడి భార్య సోనమ్ రఘువంశీ కిరాయి హంతకులతో హతమార్చింది. సోనమ్, ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహాలు కలిసి ఈ మొత్తం హత్యను ప్లాన్ చేశారు. మే 23న హత్య జరిగితే, జూన్ 2న మేఘాలయాలోని కొండల్లో రాజా రఘువంశీ మృతదేహం లభ్యమైంది. పోలీసులు విచారణలో దిమ్మతిరిగే విషయాలు వెల్లడయ్యాయి. ఉత్తర్ ప్రదేశ్ లోని ఘాజీపూర్‌లో సోనమ్‌ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ హత్యకు సహకరించిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

మే 23న మేఘాలయలోని నోంగ్రియాట్ గ్రామంలోని షిపారాలోని హోమ్ స్టే వద్ద చివరిసారిగా రాజా, సోనమ్ కనిపించారు. మే 11న రాజాతో వివాహం జరిగిన కొద్ది రోజులకే సోనమ్, రాజ్ కుష్వాహాలు కలిసి హత్యకు ప్లాన్ చేశారు. హత్య కోసమే మేఘాలయ హనీమూన్‌కి తీసుకెళ్లింది. సోనమ్, రాజాలు కలిసి ట్రెక్కింగ్ కోసం స్థానికంగా కొండల్లోకి వెళ్లిన సమయంలో ముగ్గురు హంతకులు ఆకాష్, ఆనంద్, వికాష్ వీరిని ఫాలో అయ్యారు. అలసిపోయినట్లు నటించిని సోనమ్ వీరి వెనక నడిచింది. నిర్జన ప్రదేశానికి వెళ్లిన తర్వాత, భర్తని చంపేయాలని ముగ్గురిని ఆదేశించింది.

నేరం జరిగిన ప్రదేశానికి 10 కి.మీ దూరంలో సోనమ్ కనిపించిందని, హత్య ఆమె ముందే జరిగిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. హత్య తర్వాత సోనమ్, ముగ్గురు నిందితులు 11 కి.మీ దూరంలో సమావేశమయ్యారు. అయితే, కీలక సూత్రధారి రాజ్ కుష్వాహా మేఘాలయా వెళ్లలేదు. హత్య తర్వాత సోనమ్ గౌహతికి చేరుకుని, అక్కడ నుంచి రైలులో సొంత ఊరికి బయలుదేరింది. ఆమె మే 25న ఇండోర్ చేరుకుంది. ఆమె ఉండేందుకు రాజ్ ఒక రూంని బుక్ చేశాడు. అక్కడే వీరిద్దరు కలిశారు. ఆదే సమయంలో రాజ్ మరొక హోటల్‌లో బస చేశాడు. దీని తర్వాత ఆమెను యూపీ తీసుకుళ్లేందుకు కారును ఏర్పాటు చేసినట్లు తెలిసింది. సోనమ్ జూన్ 8న అర్ధరాత్రి ఘాజీపూర్‌లో లొంగిపోయింది.









# స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకై అవగాహన


**రాజేంద్రనగర్,జూన్ 10 (ప్రజాక్షేత్రం):**

బండ్లగూడ జాగిర్ నగర పాలక సంస్థ పరిధిలోని మంగళవారం నాడు వందరోజుల ప్రణాళికల భాగంగా కమిషనర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..... బీజేఎంసీ పరిధిలోని ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉండాలని,అందుకు ప్రతి ఒక్క మహిళ పొదుపు సంఘాలలో డబ్బులను జమా రూపంలో చేస్తే కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని ఆయన సూచించారు.దీనికి ప్రభుత్వ ఆదేశాల మేరకు సూచనలు సలహాలను అవసరమగు సహాయం అందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ టి పర్వతాల,టీఎంసీ ఎస్ శ్రీలత, సెక్షన్ అసిస్టెంట్ కే సూర్య ప్రకాష్,ఆర్పీలు,ఎస్ హెచ్ జి సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు పంపిణీ చేసిన అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ,జూన్ 10(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం పట్టణంలో 568 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. కొబ్బరికాయ కొట్టి ఇండ్లు మొదలు పెట్టాలని లబ్ధిదారులకు తెలియజేశారు.గాలివానలకు ఇండ్లు కూలిపోయి ఇండ్ల కప్పులపై తాడిపత్రి కప్పుకొని జీవించేవారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదవారి కష్టాలు తెలుసుకొని ఇందిరమైండ్లు ఇస్తున్నామని అన్నారు.తెల్ల రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం కి బదులుగా సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు. భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.



# ఉరి వేసుకుని ఓ వ్యక్తి మృతి

**నిజామాబాద్,జూన్ 10(ప్రజాక్షేత్రం):**

ఆర్మూర్ కెనాల్ కట్ట కు చెందిన షేక్ పాషా వయసు (56) సంవత్సరాలు తన ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందాడు.పోలీసుల వివరాల ప్రకారం ఆరోగ్యం సరిగా లేక జీవితంపై విరక్తి చెంది తను ఉంటున్న రేకుల ఇంటిలో రేకుల కింద గల ఇనప పైపుకు చీరతో ఉరి వేసుకొని వేలాడుచుండగా కుటుంబ సభ్యులు చూసి తలుపు పగలగొట్టి చికిత్స కొరకు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్మూర్ కు తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే చనిపోయినాడు అని నిర్ధారించారు.కొడుకు షేక్ అజ్మత్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం బంధువులకు శవమును అప్పగించనైనది.



# కెనడాకు వెళ్తూ, సైప్రస్‌లో ఆగనున్న మోడీ.. టర్కీకి బిగ్ మెసేజ్..

- జీ-7 కోసం కెనడాకు వెళ్లనున్న మోడీ..
- మార్గం మధ్యలో సైప్రస్‌లో ఆగే అవకాశం..
- టర్కీకి బిగ్ మెసేజ్ పంపిస్తున్న భారత్..

**న్యూఢిల్లీ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

ప్రధాని నరేంద్రమోడీ ఈ నెల 1517 వరకు కెనడాలోని అల్బెర్టాలో జరగబోయే గ్రూప్ ఆఫ్ సెవెన్ (G7) దేశాల శిఖరాగ్ర సమావేశానికి వెళ్లనున్నారు. ఇటీవల, కెనడా ప్రధాని మార్క్ కార్నీ స్వయంగా ప్రధాని మోడీకి ఫోన్ చేసిన జీ7 సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానించారు, దీనికి మోడీ ఒప్పుకున్నారు. అయితే, కెనడాకు వెళ్తూ, మార్గం మధ్యలో సైప్రస్‌లో ప్రధాని మోడీ ఆగనున్నట్లు తెలుస్తోంది.

మధ్యధరా ప్రాంతంలోని దేశాలకు భారత్ చాలా ప్రాముఖ్యత ఇస్తోంది. సైప్రస్, గ్రీస్ వంటి దేశాలతో సంబంధాలు పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా, ఈ ప్రాంతంలో టర్కీతో సైప్రస్, గ్రీస్ దేశాలకు వైరం ఉంది. ఇదే సమయంలో టర్కీ మనకు వ్యతిరేకంగా పాకిస్తాన్‌కి సహకరిస్తోంది. దీంతో, భారత్ శత్రువుకు శత్రువు మిత్రుడు అనే ధోరణిని అవలంబిస్తోంది.

ఈ నేపథ్యంలోనే ప్రధాని మోడీ సైప్రస్‌లో కొద్ది సమయం ఆగవచ్చనే సమాచారం ప్రాముఖ్యతను సంతరించుకుంది. సైప్రస్‌లో ఇంధనం నింపుకునేందుకు ఉపయోగిస్తారని తెలుస్తోంది. ప్రధాని మోడీ తన స్వల్పకాలిక పర్యటనలో ఆ దేశ అగ్రనాయకత్వంతో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించవచ్చని సంబంధిత వర్గాలు చెప్పాయి. ఈ ప్రాంతంలో టర్కీ దుందుడుకు వైఖరి, విస్తరణవాదంపై సైప్రస్, గ్రీస్ దేశాలు టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డొగాన్‌ని విమర్శిస్తున్నాయి. గ్రీస్ ప్రాదేశిక జలాల్లో చమురు, గ్యాస్ అన్వేషణ ప్రణాళికలు, సైప్రస్ మారిటైమ్ ఎకనామిక్ జోన్లలో డ్రిల్లింగ్ నిర్వహించడంపై టర్కీపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్, సైప్రస్, గ్రీస్‌తో తన బంధాన్ని బలోపేతం చేసుకుంటోంది. ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన 10 ఏళ్లలో సైప్రస్‌తో సంబంధాలు బలపడ్డాయి. పలు సందర్భాల్లో టర్కీకి వ్యతిరేకంగా సైప్రస్‌కి భారత్ మద్దతు తెలిపింది.



# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శ

**నిజామాబాద్,జూన్:10(ప్రజాక్షేత్రం):** ఇటీవలే గత రెండు రోజుల క్రితం దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎర్గట్ల మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కీర్తి శేషులు పిట్ల మీనా భర్త పిట్ల నరేష్ కుటుంబాన్ని ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ పరామర్శించారు. వారిని ఓదార్చి దైర్యం చెప్పారు.కుటుంబ వ్యవస్థలో స్త్రీ అతి ముఖ్యమైన భూమిక పోషిస్తుందని,24గంటలు కుటుంబనికి సేవలు చేస్తూనే ఉంటుందని అలసటను కూడా పిల్లల సంతోషంలో చూస్తుంటారని,అలాగే స్వర్గీయ పిట్ల మీనా ఎర్గట్ల సర్పంచిగా గ్రామస్థులకు ఎన్నో మంచి సేవలు చేశారని కొనియాడారు.ఒక మంచి హోదాలో ఉన్నా గానీ నీడంబరంగా ఉండే వ్యక్తి ,ఆమె ఆకాల మరణం తీరని లోటు అని , కుటుంబనికి,నరేష్ అన్నకు పూడ్చుకోలేనిదని,వారి కుటుంబాన్నీ ఏమని ఓదార్చ గలను,మధ్య వయసులో భార్యను కోల్పోవడం ఎంతో దురదృష్టకరమని,నరేష్ధైర్యం తెచ్చుకొని కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఓదార్చారు.మీనా తమ్ముడు మోర్తాడ్ మాజీ సర్పంచ్ భోగ రమేష్ ,సోన్ మాజీ ఉప సర్పంచ్ గౌడ్,అర్గుల్ సురేశ్,రామ్ ప్రసాద్ ,కొండి రామచందర్,నూకల శేఖర్, క్రాంతి ఉన్నారు.



# ఢిల్లీకి ఉత్తమ్ కుమార్ రెడ్డి! అధిష్ఠానం నుంచి పిలుపు..

- రెండు రోజులుగా ఢిల్లీలోసీఎం రేవంత్ రెడ్డి
- అధిష్ఠానం నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పిలుపు
- ఉత్తమ్‌తో పాటు ఆయన సతీమణి ఎమ్మెల్యే పద్మావతి
- రాష్ట్ర కేబినెట్‌లో కీలక మార్పులు



**న్యూఢిల్లీ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

రెండు రోజులుగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్న విషయం తెలిసిందే. రాష్ట్ర కేబినెట్ కూర్పుపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కేసీ వేణుగోపాల్, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో సమావేశం అయ్యారు. రెండు గంటలకు పైగా చర్చ కొనసాగింది. ఈ సమావేశంలో మంత్రి వర్గ కూర్పుతో పాటు రాష్ట్రంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాల పైనా విస్తృతమైన చర్చలు జరిగాయని తెలుస్తోంది.

అయితే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ హైకమాండ్ నుంచి పిలుపు వచ్చింది. ఇప్పటికే ఉత్తమ్ ఢిల్లీకి పయనమయ్యారు. ఉత్తమ్‌తో పాటు ఆయన సతీమణి ఎమ్మెల్యే పద్మావతి కూడా ఉన్నారు. రెండు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే ఉండగా.. ఇప్పుడు ఉత్తమ్ కూడా వెళుతుండడంతో రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర కేబినెట్‌లో కీలక మార్పులుంటాయని తెలుస్తోంది. కాంగ్రెస్ హైకమాండ్ పలువురి మంత్రుల శాఖలను తొలగించే యోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తాజాగా మంత్రులుగా గడ్డం వివేక్ వెంకటస్వామి (చెన్నూరు), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి), వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్)లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన వారికి శాఖల కేటాయింపు అంశంపై అధిష్ఠానంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. శాఖల కేటాయింపు పై అధిష్ఠానం మరోసారి రేవంత్, ఉత్తమ్‌తో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఖాళీగా ఉన్న మరో మూడు మంత్రి పదవులు భర్తీపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సీఎంతో పాటు 11 మంది మంత్రుల చేతుల్లో దాదాపు 29 శాఖలు ఉన్నాయి.



# చౌటుప్పల్ శ్రీ సత్య దేవాసహిత అయ్యప్ప దేవాలయంలో 10 వ వార్షిక బ్రహ్మోత్సవం

**చౌటుప్పల్,జూన్ 10 (ప్రజాక్షేత్రం):** గోపూజతో ప్రారంభమైనవి దేవాలయ మూల విరాట్లకు పంచామృత అభిషేకములు గణపతి హోమం ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించడం జరిగింది. ఈరోజు అన్నదానం గుర్రం వెంకటేశం విమల దంపతులు నిర్వహించినారు ఈరోజు సాయంత్రం సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవం తిరందాసు రామలింగం సుశీల గార్ల కుటుంబ సభ్యులచే నిర్వహించబడును దేవాలయం అధ్యక్షులు కాంసెట్టి భాస్కర్ గురుస్వామి మాట్లాడుతూ శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయ పదవ వార్షికోత్సవనికి ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదములు తీసుకొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని భగవంతున్ని కోరుకున్నాం ఈ సంవత్సరం వర్షాలు సముద్ర కుర్చి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం ప్రముఖ వ్యాపారవేత్త మంచికంటి భాస్కర్ దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి తూర్పాటి శంకర్ చింతల సాయిలు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు అంతటి రాము గౌడ్ తాడూరు పరమేష్ సుర్వి నర్సింహా గౌడ్ తూర్పునూరు నరసింహ గౌడ్ చెవ్వగొని మహేష్ గౌడ్ ఎలుగుబెల్లి అనిల్ దేప అనిల్ బొడ్డు రాజేందర్ రెడ్డి మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ వీరమల్ల యాదయ్య గౌడ్ గుజ్జుల రవీందర్ రెడ్డి బడుగు మాణిక్యం ముత్యాల భూపాల్ రెడ్డి నల్ల పర్వతాలు యాదవ్ ఉప్పల కేదారినాథ్ కర్నాటి శ్యామ్ తదితర భక్తులు పాల్గొన్నారు.





# బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

**నారాయణపురం,జూన్ 10(ప్రజాక్షేత్రం):**సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల నాయకుడు మునుగోడు ముద్దుబిడ్డ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న పుట్టిన రోజు సందర్భంగా చౌరస్తా లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.అదేవిధంగా పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లపల్లి లక్ష్మణ్, యువజన సంఘం అధ్యక్షులు కొప్పు రామకృష్ణ, ఉపాధ్యక్షులు కొల్లూరి నవీన్, నియోజకవర్గ కార్యదర్శి కట్కూరు శ్రీకాంత్, నియోజవర్గ కార్యదర్శి సుర్వి శ్రీకాంత్ ,షరీఫ్, విడం సాయి, వెంకటేష్,లింగస్వామి,అనిల్ ,ప్రదీప్, కైసర్, ప్రకాష్, ఆకాష్, రామ కృష్ణ, యశ్వంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల మానప్రాణాలు రక్షించండి... మహాప్రభో

**చిత్తూరు వైఎస్సార్సీపీ మహిళా విభాగం నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి**

**చిత్తూరు జూన్ 10(ప్రజాక్షేత్రం):**పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలంలోని చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా విభాగ నాయకురాలు గౌహతి సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచింది. ఈ సంవత్సర కాలంలో మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యాలను అరికట్టడంలో ఈ కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందంటూ, వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుంచి పిలుపునివ్వడంతో కూటమి ప్రభుత్వంనికి నిరసనగా జిల్లా పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త విజయానంద రెడ్డి, ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ పూతలపట్టు వైఎస్సార్సీపీ మహిళా విభాగం నాయకురాలు పూతలపట్టు సుబ్బారెడ్డి పాల్గొని డాక్టర్ బి. ఎన్. బి. ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లోని మహిళా సాధికారతి గురించి క్లుప్తంగా వివరిస్తూ పదవుల కోసం నేడు చిన్నలు పెద్దలు అనే తేడా లేకుండా మహిళలను చిత్రహింసలకు గురి చేస్తున్నారని చెప్పారు. భారతదేశంలో హిందూ కోడ్ అమలు కానప్పుడు మహిళలకు న్యాయం జరిగినప్పుడు ఈ జ్యూడిషియల్ మినిస్ట్రీ నాకు వద్దే వద్దని అని వదిలేసిన గొప్ప మనిషి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. మహిళలు సాధక బాధకాలు గూర్చి వివరిస్తూ పార్టీ పెద్దలకు, ప్రభుత్వానికి మహిళల సమస్యలు చెప్పినా చెవిటోను ముందు శంఖం ఊదినట్టే ఉంది కానీ ఏమీ వారికి వినపడలేదు, కనపడలేదు అన్నట్లుగా ఉందని దుయ్యబట్టారు. మహిళలకు సాధికారత జరగకపోతే మహిళలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పూతలపట్టు నియోజకవర్గం లో మహిళలకు రక్షణ కరువైందని వాపోయారు. దళిత వర్గం నుంచి వచ్చిన మహిళ హోమ్ మినిస్టర్ అనిత పరిపాలన గురించి వివరిస్తూ వైసిపి పార్టీకి ఒక హోమ్ మినిస్టర్, టిడిపి పార్టీకి ఒక హోమ్ మినిస్టర్ ఉండరు .డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ఆంధ్రప్రదేశ్లో ప్రతి ఒక్క మహిళకు అనిత అమ్మే హోమ్ మినిస్టర్ అని చెప్పుకుంటూ వీటిని అన్నింటినీ ఆమె దృష్టిలో పెట్టుకొని దళిత హోం మినిస్టర్ మాకు న్యాయం చేయాలని కోరారు. మహిళా క్యారెక్టర్ అసేసినేషన్, మీడియా రూల్స్ ఇవన్నీ మాకు సంబంధం లేదని చెప్పారు.




మా మహిళలు ఆపరేషన్ సింధూర్ చేయ లేదా అని మోడీ ని ప్రశ్నించారు. పార్టీ కోసం భర్తలను పోగొట్టుకున్న సతీమణులందరూ వితంతువులు కాదని వీరవనితలు అని పేర్కొన్నారు. మాకు రిజర్వేషన్లు అవసరం లేదు మమ్మల్ని మహిళలుగా బతకనివ్వండి అని ప్రాధేయపడ్డారు. మా దేవుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. దయవుంచి కూటమి ప్రభుత్వం మహిళలను రక్షించండి అని హోమ్ మినిస్టర్ అనిత ని కోరుకున్నారు. అనంతరం రాజ్యాంగం సృష్టికర్త డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు వైఎస్ఆర్సిపి మహిళ పార్టీ శ్రేణులు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త విజయనందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితా థామస్, వైఎస్ఆర్సిపి సమన్వయకర్త సునీల్ కుమార్, శ్రీమతి హరిణి రెడ్డి, అంజలి రెడ్డి, మాజీ వైఎస్సార్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు గాయత్రీ దేవి, వైఎస్ఆర్సిపి అభిమానులు, వైఎస్ఆర్సిపి పార్టీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# అంబిటాస్ ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

- **విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి**
- **ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్**

**చౌటుప్పల్,జూన్ 10 (ప్రజాక్షేత్రం):**ఎలాంటి అనుమతులు లేకుండా అంబిటాస్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారాన్ని చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శిలు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున చౌటుప్పల్ మండలంలోని అంబిటాస్ ప్రవేట్ విద్యాసంస్థల్లో ఇలాంటి అనుమతులు లేకుండా స్కూల్లో బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్నారని తెలుసుకొని స్కూల్లో ముందు ధర్నా చేసి బుక్స్ ను మండల విద్యాశాఖ అధికారులతో సీజ్ చెప్పేయడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి ప్రకాష్ తీగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఎలాంటి అనుమతులు లేకుండా పర్మిషన్ లేకుండా అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రులను మోసం చేసి వేలాది రూపాలు వసూలు చేస్తున్నారాని , అనుమతులు లేకుండా అంబికా స్కూల్లో అమ్ముతూ విద్యా వ్యాపారాన్ని కొనసాగుతున్నారని విద్య అనేది సరుకుగా మారిందని విద్యను విద్య లాగే కాకుండా సరుకుగా మార్చుకొని వేలాదిరూపాలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేసి దోచుకుంటున్నారని ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ అనుమతి లేకుండా ప్రవేటు పాఠశాల నడుస్తున్న గాని విద్యాశాఖ అధికారులు చూసి చూడంగా వ్యవహరిస్తున్నారు తక్షణమే అధికారులు అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వాటి గుర్తింపు రద్దు చేయాలని విద్యా వ్యాపారం కాకుండా విద్య అందరికీ అందేలా విద్యాభ్యాసం ఉండాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సాతిరి మనోజ్ మండల ఉపాధ్యక్షుడు దోనూరు శ్రావణ్,వరుణ్ మండల కమిటీ సభ్యులు చీమకండ్ల కిషోర్ ,జయంత్ ,వెంకటే, సిద్ధు, మహేష్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా పున్నకైలాష్ నేత జన్మదిన వేడుకలు

**కేకు కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన కైలాష్ నేత వీరాభిమాని కైసర్**

**నారాయణపురం,జూన్ 10(ప్రజాక్షేత్రం):**సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడు ఓయూ జేఏసీ విద్యార్థి ఉద్యమ నాయకులు మునుగోడు ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత జన్మదిన వేడుకల సందర్భంగా కైలాష్ నేత వీరాభిమాని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆసుపత్రిలో ఉన్నా రోగులకు,వృద్ధులకు ఆసుపత్రి సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రఏర్పాటుకు ఉస్మానియా యూనివర్సిటీలో అనేక ఉద్యమాలు నడిపి లాఠీ దెబ్బలు వందల కేసులతో జైలు జీవితం గడిపిన గొప్ప ఉద్యమ నాయకులు పున్నా కైలాష్ నేత అని అన్నారు.వారి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలనీ వారు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ మాస్పూర్తిగా కోరుకుంటూ వారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.రాబోయే రోజుల్లో ఆయన కాంగ్రెస్ పార్టీలో మంచి పదవిలో ఉండాలి అని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు.ఈ వేడుకల్లో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిల్ల నరేష్,పత్రిక విలేకరులు కిషోర్ నేత,బోయ అనిల్ కుమార్,వైద్య సిబ్బంది,రోగులు,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఎల్ వో సి కాపి అందజేత

**ఆర్మూర్,జూన్ 10 (ప్రజాక్షేత్రం):**

నియోజకవర్గంలోని ఆలూర్ మండలం గుత్ప గ్రామం వాస్తవ్యులు బేబీ శివాన్షి ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ కోసం గాంధీ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు.కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని విన్నవించడంతో వారు వెంటనే స్పందించి స్వయానా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసి ద్వారా 1,50,000/ రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి కాపీ నీ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి దంపతులకు అందజేశారు.





# ఎనగండి తండాలో గ్రామ శాఖ అధ్యక్షుడు కరంటోతు రాజు నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన

**చౌటుప్పల్,జూన్ 10(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం ఎనగండి తండ గ్రామంలో మునుగోడు అభివృద్ధి ప్రదాత శాసన సభ్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కరంటోతు అనిత రాజు నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించనైనది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కరంటోతు రాజు నాయక్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరంటోతు శంకర్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ లచ్చు నాయక్,మండల ఎస్టి సెల్ అధ్యక్షులు ఆంగోతు శ్రీనివాస్ నాయక్,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరంటోతు నీలు నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు పానుగోతు కిరణ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడం సిగ్గుమాలిన చర్య

**సోషల్ మీడియా అధ్యక్షులు కూచుమల్ల సుధాకర్**



**వలిగొండ,జూన్ 10(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయస్తం మేనిఫెస్టో బోకస్ తెలంగాణలో విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాడిస్ట్ చర్యలు మానుకోవాలి, ప్రస్తుతం 1150 ఉన్న స్టూడెంట్స్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు 1400,కు పెంచడం 1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600,లకు పెంచడం 1450 ,ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800, పెంచడం, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి విద్యార్థులకు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా భరోసా కార్డు ఐదు లక్షలు ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని, ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని మాట తప్పిన కాంగ్రెస్ అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు, ఇంటర్ పాస్ అయిన వారికి 25,000, డిగ్రీలు పాస్ 50,000, పీజీ పాసైన వారికి 1,00,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారికి₹1,50,000 ,వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి పంగనామాలు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ అన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి.. జర సల్లగా చూడమ్మా..!

**చిన్నకల్వల గ్రామంలో అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ బోనాలు**

**సుల్తానాబాద్, జూన్ 10(ప్రజాక్షేత్రం):**రేణుక ఎల్లమ్మ తల్లి.. జర సల్లగా చూడు తల్లి అంటూ సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామస్తులందరూ అమ్మవారిని వేడుకున్నారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరూ అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని, బైండ్ల వారి ఆటపాటలతో, డప్పు చప్పులతో, శివసత్తుల పూనకాలతో రేణుక ఎల్లమ్మ తల్లి వద్దకు చేరుకొని నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరికృష్ణ హాజరై, అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నకల్వల గౌడ సంఘం అధ్యక్షులు గుర్రం సత్తయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఏరుకొండ మొగిలి గౌడ్, డైరెక్టర్లు గుర్రం శ్రీనివాస్ గౌడ్,బండి అంజయ్య గౌడ్,ఏరుకొండ రాజీరు గౌడ్, పూదరి శ్రీనివాస్ గౌడ్, బొంగోని చంద్రయ్య గౌడ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, బండి ఎల్లయ్య గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ ఏరుకొండ రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుర్రం సంపత్ గౌడ్, గౌడ సంఘం నాయకులు బండి శరువయ్య గౌడ్, ఏరుకొండ మొండయ్య గౌడ్, ఏరుకొండ లింగయ్య గౌడ్, మామిడి లింగయ్య గౌడ్, గుర్రం మొండయ్య గౌడ్, బొంగోని కుమార్ గౌడ్,గుర్రం శంకర్ గౌడ్, బొంగోని కిష్టయ్య గౌడ్, బండి తిరుపతి గౌడ్ మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్ జూన్ 10 (ప్రజాక్షేత్రం):**నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్, నటసింహం అవార్డు గ్రహీత 65వ జన్మదిన సందర్భంగా చౌటుప్పల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలునిర్వహించడం జరిగినది. బాలకృష్ణ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగినది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు నాలుగవ కుమారుడు నందమూరి బాలకృష్ణ సుమారు 100 పై సినిమాలలో నటించి సినీ రంగంలోనే ఒక వన్నె తీసుకొచ్చినటువంటి మహానటుడు అన్ని రకాల పాత్రలలో నటించి జీవాన్ని ప్రజలకు కనులకు కట్టినట్టుగా నటించిన మహోన్నత వ్యక్తి హిందూపూర్ నియోజకవర్గం నుండి మూడు పర్యాయాలు శాసనసభకు ఎన్నికైన రాజకీయ దురంధరుడు ప్రజల మనిషి నందమూరి బాలకృష్ణ వారు ఇప్పుడు బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ కు చైర్మన్ గా వ్యవహరిస్తూ పేద ప్రజల ప్రాణాలను కాపాడడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ బడుగు లక్ష్మయ్య పాల్గొని కేక్ కట్ చేయడం జరిగినది అనంతరము బాలయ్య బాబు గురించి సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగినది. కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఉమ్మడి అంజి రెడ్డి మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మారవుని అశోక్ గౌడ్ ఎడ్ల రామిరెడ్డి ప్రధాన కార్యదర్శి వరకాల వెంకటేష్ గౌడ్ మండల కార్యనిర్వా కార్యదర్శి తడక కోటేశ్వర్ మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి మండల రైతు అధ్యక్షుడు ముత్యాల పాపిరెడ్డి గీతా సెల్ అధ్యక్షుడు కంచర్ల మారయ్య ఆ మున్సిపల్ ఉపాధ్యక్షుడు గోషిక పాండు మున్సిపల్ యువత అధ్యక్షులు బోదుల గణేష్ బొడ్డు దాసు చేరుకు అశోక్ గౌడ్, అంతటి కిష్టయ్య శీను, తూర్పాటి శీను ముమ్మిడి లింగాచారి, బోదుల సాయి తదితరులు పాల్గొన్నారు.




# నాగేపూర్ గ్రామంలో గ్రామసభ

**నిజామాబాద్,జూన్:10(ప్రజాక్షేత్రం):**నవీపేట్ మండలం, నాగేపూర్ గ్రామంలో గ్రామ సభలో ఎంపీ ఓ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,కరోనా చీకున్ గున్య,మలేరియా,డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాదులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ మనోహర్,కారోబార్ శ్రీనివాస్,అంగన్ వాడి లు శృతిమ,ఆశ వర్కర్ పద్మ లు మరియు ఐకేపి సి ఏ సరిత, మరియు మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరపాలి

- గ్రామాలను దండోరోధ్యమ కేంద్రాలుగా మలచాలి
- ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ప్రారంభించినా అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడింది
- ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలిచిన అన్ని కులాలకు కృతజ్ఞతలు తెలుపుతాం..
- దేశవ్యాప్తంగా అన్నివర్గాల ప్రజల కోసం ఉద్యమిస్తాం
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ

**అమన్ గల్ జూన్ 10(ప్రజాక్షేత్రం):** జూలై 7 వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున నిర్వహించాలని , దండోరా జెండాను ఆవిష్కరించి అన్ని కులాల పెద్దలను సత్కరించి కృతజ్ఞతలు తెలపాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. అమన్ గల్ లో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మరియు అనుబంధ విభాగాల నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెదుపల్లి రఘువరన్ మాదిగ గార్లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేసి విజయం సాధించడం జరిగింది. ఈ పోరాటానికి అన్ని కులాలు మద్దతు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి శ్రేయోభిలాషులుగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ప్రారంభించినా అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిందని అన్నారు. గుండె జబ్బుల చిన్నారుల ఉచిత ఆపరేషన్ల కోసం, ఆరోగ్యశ్రీ పథకం కోసం, వికలాంగులు వృద్ధులు వితంతువుల పెన్షన్ల కోసం ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం కోసం, మహిళలపై అత్యాచారాలను అరికట్టడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని పాలకుల మీద పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఈ ఫలితాలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని అన్నారు. సుదీర్ఘ కాలం ప్రజల్లో ఉండి అన్ని వర్గాలకు ఉద్యమం ద్వారా సేవ చేసినందుకే మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం దక్కిందని అన్నారు. ఈ అవార్డు మాదిగ జాతికి దక్కిన గౌరవమని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించిన నేపథ్యంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ముందుకు సాగుతామని అన్నారు. అందుకోసం గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ విభాగాల నూతన కమిటీలను పునర్నిర్మాణం చేస్తూ ఉద్యమాన్ని శాస్త్రీయంగా, నిర్మాణాత్మకంగా, సైద్ధాంతికంగా బలంగా తయారు చేయాలని, జాతిలో సామాజిక, ఆర్థిక, రాజకీయ చైతన్యాన్ని అందించి గ్రామాలను దండోరోధ్యమ కేంద్రాలుగా మలచాలని ఆదిశగా నాయకులందరూ గ్రామాలకు తరలి శ్రమించాలని కోరారు. జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో దండోరా జెండాను ఆవిష్కరించాలని అన్నారు. ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి పెద్ద ఎత్తున వేడుకలు చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, ఎంఇఎఫ్ నాయకులు రామచంద్ర మాదిగ, తుడుం శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పిస్ తలకోడపల్లి మండల అధ్యక్షుడు కావాలి శ్రీశైలం మాదిగ ఎమ్మార్పీఎస్ అమన్ గల్ మండల అధ్యక్షుడు అబ్బు రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ కడ్తల్ మండల అధ్యక్షుడు మార్కండేయ, శ్రీరామ్, మందా రాకేష్, పర్వతాలు, కాలే శ్యాంసుందర్, కాలే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి 2రోజులు జైలు శిక్ష



**ఆత్మకూర్ జూన్ 10(ప్రజాక్షేత్రం):** వనపర్తి జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వారం రోజుల క్రిందట ఆత్మకూరు పట్టణం గాంధీ చౌరస్తా దగ్గర ఆత్మకూరు ఎస్సై, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా మస్తీపూర్ గ్రామానికి చెందిన రాముల తండ్రి అంజలన్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ వ్యక్తిని మంగళవారం ఆత్మకూరు ఏఎస్సై, రోశయ్య ఉత్తర్వుల మేరకు, కోర్టులో ప్రవేశపెట్టగా వనపర్తి జూనియర్ సివిల్ జర్జ్ శ్రీమతి బి, శ్రీలత మేడం 2 రోజుల జైలు శిక్ష రిమాండ్ విధించినట్లు ఆత్మకూరు ఏ ఎస్సై, రోశయ్య తెలిపారు.


# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి**

**పెద్దపల్లి, జూన్ 10(ప్రజాక్షేత్రం):** పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి తెలిపారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి, పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులో ఉపాధ్యాయులు, పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు గురించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వ పాఠశాలలో కట్టుదిట్టంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని వ్యర్థ పదార్థాల నిర్వహణపై ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాలలోని తరగతి గదులు టాయిలెట్లు కారిడార్ మెట్లు ఆట స్థలాలు అసెంబ్లీ ప్రాంతాలు సిబ్బంది గదులు కార్యాలయ ప్రాంతాలు నీటి ట్యాంకులు అండ్ వాషింగ్ స్టేషన్లను ఎలా శుభ్రపరుచుకోవాలో అనే అంశం మీద ప్రతి మండలం నుంచి ఒక ఉపాధ్యాయునికి, 2 పారిశుధ్య సిబ్బందికి శిక్షణ అందించామని అన్నారు. జూన్ 11 నాడు ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పారిశుధ్య కార్మికుల సిబ్బందికి మండల కేంద్రాలలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పారిశుధ్య పనులపై అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారి సూచించారు. పాఠశాలలోని పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత చేతులు తరచుగా కడుక్కోవడం, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాల పట్ల అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి టి సురేందర్, రిసోర్స్ పర్సన్ దయాకర్, సమన్వయకర్త అజీమ్ దబీర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# హే .......భగవాన్ హైతబాద్ అక్రమాలను ఆపే నాధుడే లేడా

- షాబాద్ మండలంలో పెద్ద సోల్పేట్ రెవెన్యూలో సర్వే నంబర్ 350 ,120 ఎకరాలులో ఎర్ర మట్టి మాఫియా.
- అధికారుల కనుసైగలోని ప్రభుత్వ భూములు అక్రమ ఎర్రమట్టి విక్రయిస్తున్నారు.
- ఈ అక్రమాలను ఆపే నాధుడే లేడా?.
- ఎన్ని పత్రిక కథనాలు వచ్చిన మమ్మల్ని ఎవరు ఏం పీకలేరు అంటూ ప్రజా ప్రతినిధులకు బెదిరింపులు.


షాబాద్, జూన్ 10(ప్రజాక్షేత్రం): ఎన్ని పత్రిక కథనాల్లో వచ్చిన ఆగని మట్టి మాఫియా రోజురోజుకు దిగజారి పోతున్నారు. అధికార పార్టీ అండ దండలతో అక్రమార్కులు, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దందా కొనసాగిస్తున్నారు. విలువైన ప్రభుత్వ భూముల్లో ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపట్టి విలువైన మట్టిని తరలించేస్తున్నారు. ఈ తవ్వకాలతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడి విలువైన వనాలు నేలకూలుతున్నాయి.షాబాద్ మండలంలోని రెవెన్యూ పరిధిలో మట్టి మాఫియా అక్రమ తవ్వకాలకు తెరలేపింది. హైతాబాద్ రెవెన్యూ ప్రాంతంలో పెద్ద సోల్పేట్ సర్వే నంబర్ 350 మొత్తం 120 ఎకరాలు. https://maps.app.goo.gl/WuYM229gijxaFFZB7 గూగుల్ మ్యాప్ ఆధారాలతో. ప్రభుత్వ భూములను గోరాతి ఘోరంగా అక్రమంగా తవ్వకాలు తీస్తున్నారు. ప్రభుత్వ భూమిలో నుండి తవ్వకాలు చేసి దగ్గర్లో ఉన్న కంపెనీలకు తరలిస్తున్నారు.ఒక టిప్పర్ మట్టి 4000 నుంచి 8,000 వరకు టిప్పర్ నంబర్ ప్లేట్ AP26TF2184,TS07UP1035 టిప్పర్లతో కంపెనీలలో డంపింగ్ చేసి అమ్ముతున్నారు. ప్రభుత్వ భూములు కనిపిస్తే మట్టి మాఫియా పదేపదే తో వ్వుకుంటుంది రాత్రి వేల టిప్పర్లతో తరలిస్తున్నారు. కొందరు నాయకుల అండదండలతో ఈ దందా సాగుతుందని ఆరోపణలు ఉన్నాయి. ఆయా గ్రామాల పరిధిలోని రెవెన్యూ పంచాయతీ కార్యదర్శులు మట్టి అక్రమ రవాణా జరుగుతున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుడడంతో ప్రభుత్వ భూములు గుంతలుగా మారి నీళ్లు నిలిచాయి ,చెడిపోతున్నాయి ఆ గుంటలలో పడి ఎవరైనా గొర్ల కాపరి కానీ మేకల కాపరి కానీ అందులో పడితే ప్రాణాలకే ప్రమాదంగా మారింది. మండల శాఖ అధికారులు తమ పరిధిలో జరిగే అభివృద్ధి పనులను, మట్టిని తరలించేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వకున్నా వ్యాపారులు తమ వ్యాపారాన్ని యధేశ్చగా కొనసాగిస్తున్నారు. మండల అధికారులు వెంటనే స్పందించి మట్టి అక్రమ రవాణాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**హైతాబాద్ చౌరస్తా కాడికి రా చూసుకుందాం!**

శనివారం నాడు అర్ధరాత్రి 9:30 నుండి రెండు గంటల మధ్యలో ఎర్ర మట్టి దందా మళ్లీ దాదాపు 20 టిప్పర్లతో దండ కొనసాగిస్తుంది. ఎన్ని పత్రిక గత నాలుగు వచ్చిన పట్టించుకోని అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు ఎమ్మార్వో పోలీసులు వీరందరూ కుమ్మక్కై వీల కనుసైకిలోనే, ఈ దండ కొనసాగుతుందని ఆరోపణలు ఉన్నాయి. మండలంలో జరుగుతున్న మట్టి దంత పై మైనింగ్, పోలీస్, రెవెన్యూ విభాగాల అధికారులు ఆరా తీస్తున్నట్టుగా పైకి చెబుతున్నా, లోలోన మాత్రం వీరి అనుమతులతోనే యదేచ్ఛగా ఈ దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. లేకపోతే అడ్డు అదుపు లేకుండా, విచ్చలవిడిగా టన్నుల కొద్ది మట్టిని వ్యాపారాలు ఎలా తరలిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. వారం రోజుల క్రితం టిప్పర్లను సీజ్ చేసిన అధికారులు లోతుగా దృష్టి సారించకపోవడం పట్ల కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి అక్రమ మట్టి తందపై సంబంధిత విభాగాల అధికారులు అందరూ దృష్టిసారించి కట్టడి చేయాలని, లేకపోతే చెరువులు గుట్టలు లూటీ అవుతాయని పలువురు అంటున్నారు. అంతేకాదు అక్రమ మట్టి తరలింపును అడ్డుకొని ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. అక్కడికి వెళ్లిన ప్రజాప్రతినిధులకు బెదిరింపులు మీరు ఎలా ఫోటోలు తీస్తారో చూస్తా! మీరు రోడ్లో కారు అడ్డం పెడతారా! మీరెవరు మమ్మల్ని ప్రశ్నించడానికి! మా భూములు మా ఇష్టం మీరెవరు చూసుకుందాం హైతాబాద్ చౌరస్తా కాడికి రా అని బెదిరింపులు.

**లొకేషన్ చేంజ్**

పత్రిక కథనాల్లో వస్తున్నటువంటి దందలపై లొకేషన్ జీన్స్ చేసిన ఎర్రమట్టి దండ వ్యాపారులు రెండు రోజుల క్రితం ఒక దగ్గర ఇప్పుడు ఇక్కడ దందా కొనసాగుతోంది. https://maps.app.goo.gl/1z4qD3iWzszZMaz87 గూగుల్ లొకేషన్. సర్కారు జాగా ఉందంటే వారికి పండగే. కోట్ల రూపాయల విలువ చేసే స్థలాలను అక్రమంగా కొనసాగుతున్న ఎర్రమట్టి దండ. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం మౌనం వీడడం లేదు. ప్రభుత్వ భూమిని కాపాడుకునేందుకు ఆ గ్రామస్తులు, అక్కడ ఉన్న ఫామ్ హౌస్ ఓనర్లు ఎంతమందికి విన్నవించినా ఫలితం లేకుండా పోతోంది. చివరకు షాబాద్ ఎమ్మార్వో సైతం ఇటీవల ఫిర్యాదు చేశారు. అయినా, ఫలితం లేకుండా పోతోంది. అధికారులు దీనిని అడ్డుకోవడం అటుంచి అక్రమార్కులకే వత్తాసు పలుకుతున్నారు. అధికారులకు మామూలు ముడుపులు మూడుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి.ఎర్రమట్టికి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో... హైతాబాద్ భూములపై అక్రమార్కుల కన్ను పడింది. దీంతో గత కొన్నిరోజులుగా యథేచ్ఛగా తవ్వకాలు సాగిస్తున్నారు. హైతాబాద్ పట్టణానికి చెందిన కొందరు వ్యాపారులు అర్ధ రాత్రి 8 గంటల నుంచి 3 గంటల వరకు మట్టిని తరలిస్తున్నారు. గతంలో పోలీసులు, అధికారులు టిప్పర్లను పట్టుకొని జరిమానా వేసేవారు. ప్రస్తుతం అధికార పార్టీ నేతల అండదండలు ఉండటంతో మట్టి దందాకు అడ్డూ అదుపు లేకుండాపోయింది. టిప్పర్ ఎర్రమట్టి 4000, గరుసు 8000 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. టిప్పర్ నడిపే వ్యక్తుల సమాచారం హిటాచికి 1200, టిప్పర్ కి 1000 రూపాయలు, మిగిలినవి దందా చేసే వారికి అని ఆరోపణలు. మట్టి అక్రమ తవ్వకాలతో భారీగా గుంతలు పడి... భూమి ఎందుకూ పనికిరాకుండా పోయింది. ఎంతో విలువైన , ఈ భూముల్లోని సారవంతమైన ఎర్రమట్టిని తరలించేయడం వల్ల ఈ భూములు ఎందుకూ పనికిరాకుండా పోయే ప్రమాదముందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.



**ప్రభుత్వ భూములు నాశనము అవుతున్న అధికారులు గప్చుప్**

హైతబాద్ గ్రామం లో ఉన్న ఆయా గ్రామాల పరిధిలోని రెవెన్యూ పంచాయతీ కార్యదర్శులు మట్టి అక్రమ రవాణా జరుగుతున్న చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.అక్రమ వెంచర్లకు అక్రమంగా మట్టి తరలింపు మండలంలో యదేచ్ఛగా కొనసాగుతుంది. షాబాద్ మండల పరిధిలోని పెద్ద సోల్ పెట్ గ్రామ శివారు భూములలో 120 ఎకరాలలో ఇప్పటికే 8 ఎకరాలు తవ్వకాలు జరిగాయి. ఈ వ్యవహారం అనునిత్యం కొనసాగుతూనే ఉంది. మైనింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. సొంత పట్టగలిగిన భూముల నుండి కూడా మట్టి తవ్వకాలు చేపట్టాలంటే వాటికి సంబంధించిన అధికారుల నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ వాటిని బేఖాతరు చేస్తూ... అలవాటు పడిన కొంతమంది వ్యాపారస్తులు యదేచ్ఛగా ఎర్రమట్టిని నూతన వెంచర్లకు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ముందు ఎన్నో పత్రిక కథలనలో వచ్చిన ఒక్కసారి మాత్రమే టిప్పర్ సేల్స్ చేసి జరిమానా వేసి మళ్లీ వదిలేశారు. ఎర్రమట్టి మాఫియా మళ్లీ దంతా కి దిగారు. ఎన్ని అక్రమాలు జరుగుతున్న అధికారులు సమాచారం అందినప్పుడు పట్టుకుంటున్నారు, వదిలేస్తున్నారు, ఇంకా ప్రభుత్వ భూములు కాపాడే అధికారులే తమ్ముడు పోతున్నారని ఆరోపణలు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారు చుట్టుపక్కల ఉన్న ప్రజలు రైతులు ఆరోపిస్తున్నారు. కరెంటు స్తంభాలు ఉన్నాయని కూడా లెక్కచేయకుండా ఎర్రమట్టి తవ్వారు ఇది ఎంతటి దారుణం అని అక్కడ ఉన్న రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇలాంటి ఘటనపై పోలీసులు అధికారులు చర్యలు తీసుకోకపోవడం వలన ఈ పరిస్థితి ఎదురవుతుంది. అర్ధరాత్రి గొట్టు చప్పుడు కాకుండా ఈ దందా నడుస్తోందని స్థానికులు చెబుతున్నారు.



# పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం...

- నిరుపేదలు ఎవరు అధైర్య పడొద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం...
- గాగిరెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ...
- హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..

**చిగురుమామిడి జూన్ 10(ప్రజాక్షేత్రం):** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల సహకారం అవుతుందని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్యపడవద్దని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ కాజా మొయినుద్దీన్ తో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గురు పోశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలానికి 305 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, గాగిరెడ్డి పల్లి గ్రామానికి 15ఇండ్లు మంజూరైనట్లు చెప్పారు. ప్రభుత్వం నిరుపేదలకు కల్పిస్తున్న అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోని వీలైనంత త్వరగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని చెప్పారు. బిఆర్ఎస్ 10ఏండ్ల ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తుంటే చూస్తూ ఓర్వలేక ప్రజలను పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించలే తప్ప ఇలా అర్థరహిత విమర్శలు చేయడం మానుకోవాలని తిరుపతి రెడ్డి తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు నరాల, సింగిరెడ్డి జనార్ధన్ రెడ్డి, మంద వెంకటవ్వ, రావుల బ్రహ్మం, మంద వెంకటయ్యలు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గోల్లేనా సంపత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ షాబుద్దీన్, కాల్వల రాజేశ్వర్ రెడ్డి, బొమ్మగాని వెంకటేశం గౌడ్, బొమ్మగాని పరశురాములు గౌడ్, గట్టు ప్రశాంత్, మాజీ సర్పంచులు సన్నిల్ల వెంకటేష్, దారవేణి మొండయ్య, రావుల సువర్ణ చారి, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బడి వద్దు,ప్రభుత్వ బడి ముద్దు

**షాబాద్ జూన్ 10(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం షాబాద్ మండలంలోని మన్మర్రి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు అని ప్రాథమిక పాఠశాల మన్మర్రి ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ప్రతి ఏటా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, ఉదయం రాగి జావా, మధ్యాహ్నం పౌష్టిక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్వచ్ఛంద సంస్థల సహకారంతో చిక్కిల్లు, బిస్కెట్లు తదితర శక్తినిచ్చే తినుబండారాలను అందించడం జరుగుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన కొనసాగుతుందని, ఈ సంవత్సరం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో డిజిటల్ విద్యా బోధన తరగతులను నడపడం జరుగుతుందని, ఎలాంటి రుసుములు చెల్లించకుండా పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, మంచి స్వేచ్ఛయుత వాతావరణంలో నైతిక విలువలతో కూడిన నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించడానికి మంచి అనుభవంగల, నిష్ణితులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్నారని తెలిపి విద్యార్థులను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా మోటివేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ వెంకటేష్, రమేష్ జంగయ్య శామలమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.



## బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, జూన్ 10(ప్రజాక్షేత్రం):** 202526 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు జూన్ 6 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. మూడవ తరగతిలో లంబాడ బాలికలకు ఒకటి, బాలురకు ఒకటి, ఎరుకుల బాలురకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు. ఐదవ తరగతిలో గోండు బాలురకు ఒకటి, 8వ తరగతి లో లంబాడ బాలికలకు ఒకటి చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 17లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి జూన్ 20న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652118867 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పెంచిన విద్యార్థుల బస్ పాస్ చార్జీలను తగ్గించాలి



**చేవెళ్ల జూన్ 10(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచడం విద్యార్థులను విద్య రంగానికి దూరం చేయడంలో భాగమే గత కేసీఆర్ పాలనలో ఉన్న దౌర్భాగ్యమైన పరిపాలననే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వము అనుసరిస్తున్నది. అని పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ అన్నారు. ప్రభుత్వాలు విద్యార్థుల పట్ల ఇంత కర్కశంగా వ్యవహరించడం సరికాదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెంచిన విద్యార్థుల బస్ పాస్ చార్జీలను తగ్గించాలి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, వివిధ వర్గాల పేద ప్రజల విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా ( పిడిఎస్ యు) డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ప్రస్తుతం 1150 ఉన్న స్టూడెంట్స్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం.1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం. 1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు .విద్యా భరోసా కార్డు ఐదు లక్షలు, ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం. ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ హామీని నిలబెట్టుకోవాలి. అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు ఇంటర్ పాస్ అయిన వారికి 25000 డిగ్రీలు పాస్ 50000 పీజీ పాసైన వారికి 1,00,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారికి₹ 1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి చెయ్యలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగాన్ని రక్షణ చేసి కనీస సౌకర్యాలు కల్పించాలి. లేకపోతే పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## హైదరాబాద్ లో మరో ఉప ఎన్నిక!

**హైదరాబాద్ జూన్ 10(ప్రజాక్షేత్రం):** తెలంగాణలో మరో ఉప ఎన్నికలకు రాజకీయ వేడి రాజేస్తుంది, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో హైదరాబాద్ నగరంలో బై పోల్ అనివార్యం అయింది, ఆర్నెళ్లులోపు ఎన్నికలు జరిగే అవకాశం ఉండగా ఎన్నిక ఏకగ్రీవం కాబో తుందా? లేక సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేం దుకు బీఆర్ఎస్ ఎలాంటి ఎత్తులు వెయ్యబోతుంది, కంటోన్మెంట్ మాదిరిగా కాంగ్రెస్ పార్టీ తన కైవసం చేసుకోనుందా? అయితే కంటోన్మెంట్ ఉప ఎన్నికల పరీక్షలో నెగ్గిన అధికార కాంగ్రెస్ పార్టీ.. జూబ్లీహిల్స్‌లోనూ పాగా వేయాలనే పట్టుదలతో ఉంది. దానికి అనుగుణంగా వ్యూహరచనకూ సిద్ధమైనట్లు తెలుస్తోంది. వాస్తవానికి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి హైదరాబాద్ జిల్లాలో ఒక్క సీటు కూడా దక్కలేదు. ఖైరతాబాద్‌లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్.. ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరారు. లోక్‌సభ ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీ తరపున సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి, ఓటమిపాలయ్యారు. అదే సమయంలో.. ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణంతో కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో గెలిచి.. బీఆర్ఎస్ సిటింగ్ సీటును కైవసం చేసుకోవడం అప్పట్లో కాంగ్రెస్ కు పెద్ద ఊరట నిచ్చింది. జూబ్లీహిల్స్ సీటునూ గెలుచుకుని హైదరాబాద్‌లో పార్టీ ప్రాతినిధ్యాన్ని పెంచు కోవాలని భావిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వానికి మజ్లిస్ అన్ని విధాలుగా సహకరిస్తూ వస్తోంది. మజ్లిస్ సహకారంతో జూబ్లీహిల్స్ సీటును సునా యాసంగా కైవసం చేసుకోవచ్చునన్న అంచనాతో కాంగ్రెస్ పెద్దలు ఉన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి


- ఘనంగా చేవెళ్ల మండల సిపిఐ మహాసభలు
- సిపిఐ జిల్లా కార్యదర్శ పాలమాకుల జంగయ్య

**చేవెళ్ల జూన్ 10(ప్రజాక్షేత్రం):** చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల మండల సిపిఐ మహాసభలు మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల పైన మైనారిటీల పైన దాడులు పెరిగాయని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బడా బాబులకు బడా పారిశ్రామికవేత్తల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి పనిచేస్తుందని ఎన్నికలకు రాకముందు విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి పౌరుడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తానన్న మోడీ 11 సంవత్సరాల ఆయన 11 రూపాయలు కూడా వేయలేని దుస్థితి నెలకొందని వాపోయారు ఒకపక్క యువతీ యువకులకు ఉద్యోగాలు రాక చెడు విసరాలకు బానిసలై బలైపోవడం జరుగుతుందని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తారన్న మోడీ లక్ష ఉద్యోగాలు చేయలేదని తెలిపారు అదే విధంగా రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని దానికి అనుగుణంగా ప్రజల యొక్క తరసరి ఆదాయం పెరగటం లేదని వాపోయారు రోజురోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ప్రజల కొనుగోలు శక్తి పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారాలను వచ్చిన తర్వాత ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రజలు చెల్లించే పన్నులు ఎక్కడ పోతున్నాయని ప్రశ్నించారు చేవెళ్లలోని 75 వ సర్వే నెంబర్ లో సుమారు రెండున్నర సంవత్సరాల నుండి భూ పోరాట కేంద్రంలోగుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు మంచినీటి సౌకర్యం కరెంటు సౌకర్యం మొబైల్ టాయిలెట్ సౌకర్యం కల్పించి పట్టాలు ఇవ్వాలని లేదా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు ఈరోజు జరిగిన చేవెళ్ల మండల మహా సభలలో నూతన కమిటీని 27 మంది కౌన్సిల్ సభ్యులతో 11 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు రెండవసారి సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శిగా ఏం సత్తిరెడ్డిని సహాయ



కార్యదర్శులుగా ఎండి మక్బూల్ వడ్ల మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నుకోబడిన నూతన కమిటీకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రభు లింగం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి సుభాన్ రెడ్డి ఏం సుధాకర్ గౌడ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ నీలని ఎలీషా కృష్ణ లలిత మీనాక్షి జయమ్మ బాబురావు పాపయ్య వినోద ఒగ్గు సత్యనారాయణ కృష్ణ చారి పోచయ్య అంజిరెడ్డి మల్లారెడ్డి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆగని మంత్రి పదవుల రగడ.. ఎమ్మెల్యే కవ్వంపల్లి దంపతుల కీలక వ్యాఖ్యలు



**మానకొండూరు జూన్ 10(ప్రజాక్షేత్రం):** మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దంపతులు కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఎమ్మెల్యే బర్త్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి అనురాధ మాట్లాడుతూ.. "మమ్మల్ని తొక్కేశామని కొందరు సంతోష పడుతున్నారు. కవ్వంపల్లి ఎంత తొక్కితే అంత ఎదుగుతారు" అని వ్యాఖ్యానించారు. "రాష్ట్ర స్థాయిలో తన సేవలు అవసరం లేదని ఆ దేవుడు అనుకున్నాడేమో" అని సత్యనారాయణ అన్నారు. రాష్ట్రంలో ఇటీవల మూడు మంత్రి పదవులను భర్తీ చేసిన విషయం తెలిసిందే. పదవుల భర్తీకి ముందు కేబినెట్లో తమకు అవకాశం కల్పించాలని మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు సీఎంతో పాటు అధిష్టానాన్ని కలిసి విన్నవించారు. ఈ మేరకు మాదిగ సామాజిక వర్గం నుంచి ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి కేటాయించారు. అయితే ముందు కవ్వంపల్లి సత్యనారాయణకు మంత్రి పదవి కన్ఫర్మ్ అయినట్లు వార్తలు వచ్చాయి. తీరా లక్ష్మణ్కుమార్కు మినిస్టర్ పోస్ట్ ఇవ్వడంతో కవ్వంపల్లి దంపతులు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం మంత్రి పదవి ఆశించి భంగపడ్డవారు. అలకబూనిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు బుజ్జగించారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో కాంగ్రెస్ నాయకులు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. మంగళవారం నియోజకవర్గంలో నిరసనలు తెలిపారు.

## కడియం దగ్గర భజనపరుల సంఖ్య పెరుగుతోంది!

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి దగ్గర భజనపరుల సంఖ్య పెరుగుతోంది
- కడియం నిరంకుశ పాలన మళ్లీ ప్రారంభమైంది
- కడియం అనుచరులు డబ్బులు వసూలు చేస్తున్నారు



**హైదరాబాద్ జూన్ 10(ప్రజాక్షేత్రం):** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దగ్గర భజనపరుల సంఖ్య పెరుగుతోందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఎద్దేవా చేశారు. కడియం శ్రీహరిని చూస్తే సొంత పార్టీ నేతలే భయపడుతున్నారని విమర్శించారు. కడియం పని చేయాలంటే కమిట్మెంట్ కావాల్సి వస్తుందని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో కడియం అనుచరులు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో 19942004 నాటి కడియం నిరంకుశ పాలన మళ్లీ ప్రారంభమైందని తాటికొండ రాజయ్య పేర్కొన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మీడియా సమావేశంలో కడియం శ్రీహరిపై తాటికొండ రాజయ్య ఫైర్ అయ్యారు.

'ఎమ్మెల్యే కడియం శ్రీహరి పని చేయాలంటే కమిట్మెంట్ కావాల్సి వస్తుంది. కమిట్మెంట్ అయితేనే కడియం శ్రీహరి దగ్గర పనులు అవుతున్నాయి. కడియం అంటే కమిట్మెంట్ కాదు.. కడియం అంటే కన్నింగ్. పని కావాలంటే మొదట కమిట్ అవ్వాల్సిందే. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో కడియం అనుచరులు డబ్బులు వసూలు చేస్తున్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో 19942004 నాటి కడియం నిరంకుశ పాలన మళ్లీ ప్రారంభమైంది. కడియం శ్రీహరిని చూస్తే సొంత పార్టీ నేతలే భయపడుతున్నారు. కడియం దగ్గర భజనపరుల సంఖ్య పెరుగుతుంది' అని తాటికొండ రాజయ్య మండిపడ్డారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్.. ఓపెన్ కోర్టు విచారణకు ఒప్పుకోకుంటే?

- కమీషన్ కార్యాలయంలోని కోర్టు హాలుకు అభిమానులు తాకిడి
- ఇన్ కెమెరా విచారణ చేసే యోచనలో కమిషన్
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చే యోచనలో కేసీఆర్

**హైదరాబాద్ జూన్ 10(ప్రజాక్షేత్రం):** నేడు కాళేశ్వరం కమిషన్ ముందు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరుకానున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు బీఆర్కే భవన్‌లోని కాళేశ్వరం కమీషన్‌కు కేసీఆర్ హాజరుకానున్నారు. ఈనెల 6న బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్, 9న బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును ఓపెన్ కోర్టులో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించింది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించిన విషయం తెలిసిందే.

కేసీఆర్ రాక సందర్భంగా కాళేశ్వరం కమీషన్ కార్యాలయంలోని కోర్టు హాలుకు అభిమానులు తాకిడి ఎక్కువగా ఉంటే.. మాజీ ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా విచారించే అవకాశం ఉంది. ఒకవేళ ఓపెన్ కోర్టు విచారణకు కేసీఆర్ ఒప్పుకోకుంటే.. ఇన్ కెమెరా విచారణ చేసే యోచనలో కమిషన్ ఉన్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ విచారణ సందర్భంగా బీఆర్కే భవన్ వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ పోలీస్ బందోబస్తును పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

రేపు కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరుకానున్న నేపథ్యంలో ఎమ్మెల్యే హరీశ్ రావుతో కేసీఆర్ రెండుసార్లు భేటీ అయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిన్న, ఈరోజు కేసీఆర్, హరీశ్ రావు మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ ఓ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేశారట. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం.



## పీసీసీ కార్యవర్గం ఏర్పాటుకు 18 నెలలు పట్టింది.. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఎద్దేవా!



**హైదరాబాద్ జూన్ 10(ప్రజాక్షేత్రం):** ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కు అనే రీతిలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలన ఉందని బీజేపీ ఎంపీ డా.కే. లక్ష్మణ్ విమర్శించారు. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుకు 18 నెలలు పట్టిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 46వ సారి ఢిల్లీ పర్యటన వెళ్లారు అనుకుంటా అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి 18 మాసాల పాలన విశ్లేషిస్తే.. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్నారు. పేద, వెనుకబడిన వర్గానికి చెందిన నరేంద్ర మోడీ ప్రధాని అయ్యారన్నారు. ప్రపంచంలోనే ప్రధాన ఆర్థిక శక్తిగా భారత్‌ను రూపొందించే లక్ష్యంతో గత 11 ఏళ్లుగా మోడీ పాలన సాగిందని ఎంపీ లక్ష్మణ్ ప్రశంసించారు.

'పేద, వెనుకబడిన వర్గానికి చెందిన మోడీ ప్రధాని అయ్యారు. ప్రపంచంలోనే ప్రధాన ఆర్థిక శక్తిగా భారత్‌ను రూపొందించే లక్ష్యంతో గత 11 ఏళ్లుగా మోడీ పాలన సాగింది. సబకా సాత్, సబ్ కా వికాస్ నినాదంతో పాలన సాగించారు ప్రధాని మోడీ. మినిమమ్ గవర్నమెంట్, మాగ్జిమమ్ గవర్నెన్స్‌తో ప్రజలకు పాలన అందించారు. అణగారిన వర్గాలకు, మహిళలకు ప్రభుత్వంలో అండ్ పార్టీలో పెద్ద ఎత్తున అవకాశాలు ఇచ్చారు. వికసిత్ భారత్ లక్ష్యంతో స్వావలంబన దిశగా పాలన సాగింది. కోవిడ్ నుంచి ఆపరేషన్ సిందూర్ వరకు రాజీ లేకుండా ప్రజాక్షేమం, దేశ రక్షణ కోసం పరితపించారు. జపాన్‌ను అధిగమించి నాలుగవ ఆర్థిక శక్తిగా ఆవిర్భావం. అతి త్వరలోనే మూడవ ఆర్థిక శక్తిగా ఆవిర్భవించనున్నాం. శత్రువు గడ్డపై అడుగు పెట్టి, తీవ్రవాదులను తుదముట్టించి ప్రపంచానికి ఒక సందేశం ఇచ్చారు ప్రధాని మోడీ. ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్తాన్‌ను ప్రపంచం ముందు దోషిగా నిలబెట్టడంలో విజయవంతం అయ్యారు' అని బీజేపీ ఎంపీ డా.కే. లక్ష్మణ్ అన్నారు.

'పలు దేశాల్లో చిక్కుకుపోయిన లక్షలాది భారతీయలనే గాకుండా, పలు ఇతర దేశస్థులను కూడా రక్షించి స్వదేశాలకు తరలించడం మరచిపోలేని గొప్ప చర్య. దేశంలో 136 వందే భారత్ రైళ్లను కొత్తగా ప్రారంభించడం ప్రధాని మోడీ సాధించిన ఘన విజయం. 11 కోట్ల మంది రైతులకు 3.7 కోట్ల లక్షల రూపాయల ఆర్థిక తోడ్పాటును అందించడం, దేశంలో 15 కోట్ల మందికి సురక్షితమైన తాగునీరు సదుపాయం, కరోనా సమయంలో 20 కోట్ల మందికి నేరుగా బ్యాంకు ఖాతాల ద్వారా ఆర్థిక సహాయం అందించారు ప్రధాని మోడీ. గత ప్రభుత్వ హయాంలో మాత్రం 12 లక్షల కోట్ల రూపాయల మేరకు కుంభకోణాలు' అని ఎంపీ లక్ష్మణ్ చెప్పుకొచ్చారు.

## కుల సమీకరణ ఆధారంగా బీజేపీ అభ్యర్థి.. ఎమ్మెల్యే రాజా సింగ్ హాట్ కామెంట్స్!

- ఆరు నెలల తర్వాత జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక
- కుల సమీకరణ ఆధారంగా బీజేపీ అభ్యర్థి
- ముస్లిం ఓటు బ్యాంకును ఏ పార్టీకి అమ్ముతారో?

**హైదరాబాద్ జూన్ 10(ప్రజాక్షేత్రం):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల ఆరు నెలల తర్వాత ఉంటుందని గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. ఉప ఎన్నికల కోసం కుల సమీకరణ ఆధారంగా అభ్యర్థిని బీజేపీ నిర్ణయించబోతోందని పరోక్షంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో ముస్లిం ఓట్ బ్యాంకును బీఆర్ఎస్‌కి ఎంఐఎంలు విక్రయించారని విమర్శించారు. ఉప ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకును ఎంఐఎం నేతలు ఏ పార్టీకి అమ్ముతారో చూడాలని ఎమ్మెల్యే రాజాసింగ్ హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, రాజా సింగ్ మధ్య కోల్డ్ వార్ నడుస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

హైదరాబాద్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్ మీడియాతో మాట్లాడుతూ... 'జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక ఆరు నెలల తర్వాత ఉంటుంది. గత ఎన్నికల్లో ముస్లిం ఓట్ బ్యాంకును బీఆర్ఎస్‌కి ఎంఐఎంలు విక్రయించారు. రానున్న ఉప ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకును ఎంఐఎం నేతలు ఏ పార్టీకి అమ్ముతారో?. అధికార కాంగ్రెస్ పార్టీకి విక్రయిస్తారా? లేదా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి అమ్ముతారా? అనేది చూడాలి. ఇక బీజేపీ విషయానికి వస్తే గతంలో కుల రాజకీయం జరిగింది. ఇప్పుడు కూడా కుల రాజకీయం జరుగుతుందా? లేదా సీనియర్ వాళ్లకి అవకాశం ఇస్తారా? అన్నది చూడాలి' అని అన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో సోమవారం మరణించిన విషయం తెలిసిందే. మరికొన్ని నెలల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది.



# మూతపడిన పాఠశాలలను పున ప్రారంభించాలి

- మట్టి మనిషి పౌండేషన్ చైర్మన్ పరశురామ

**ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం :**

జగదేవపూర్ గ్రామాల్లో మూత పడిన ప్రభుత్వ పాఠశాలలను వెంటనే పునః ప్రారంభించాలని మట్టి మనిషి ఫౌండేషన్ చైర్మన్ కె పరుశురాం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నిర్మల్ నగర్ గ్రామంలో మూతపడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదేవపూర్ మండలంలో కరోనా మహమ్మారి కంటే ముందు కొన్ని గ్రామాలో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులతోకళకళలాడేవని తెలిపారు. కరోనా మహమ్మారి తర్వాత నిర్మల్ నగర్, రాంనగర్ పాఠశాలలు పూర్తిగా మూత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామాల్లో ప్రాథమిక విద్య చదువుతున్న వారు చాలామంది విద్యార్థులు ఉన్నారని వారంతా ప్రభుత్వ పాఠశాల అందుబాటులో లేకపోవడం వల్ల ప్రైవేటు పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నిర్మల్ నగర్ లో నూతనంగా పాఠశాల భవనం ఉన్నప్పటికీ విద్యార్థులు లేక నిరుపయోగంగా మారిందన్నారు. బడిబాట కార్యక్రమంలో అధికారులు ఆ గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసి మూతపడిన పాఠశాలలు ప్రారంభించాలని కోరారు. అలాగే అలిరాజ్ పేట గ్రామంలో గత ఏడాది ప్రభుత్వ పాఠశాల ప్రారంభించారని విద్యార్థుల సంఖ్య చాలా తక్కువ ఉందన్నారు. ఆ పాఠశాలలో కూడా విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో గత ఏడాది అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా మరమ్మత్తు పనులు చేపట్టినట్లు వివరించారు. కాగా నేటికీ కొన్ని పాఠశాలలో పూర్తిస్థాయిలో మరమ్మత్తు పనులు చేపట్టలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి సెలవులు పూర్తై పాఠశాలలు పునః ప్రారంభానికి సిద్ధమైనట్లు తెలిపారు. అయినప్పటికీ నేటికీ మరమ్మత్తు నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడంతో విద్యార్థులకు పాత సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఆయా పాఠశాలలో నిలిచిపోయిన అమ్మ ఆదర్శ మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని కోరారు. ఆయా గ్రామాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు.




# భూభారతి ప్రతి రైతుకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్

**దుబ్బాక ప్రజాక్షేత్రం న్యూస్ జూన్ 10**


మంగళవారం దుబ్బాక మండలంలోని అప్పన పల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు ను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... భూ సమస్య కలిగిన ప్రతి ఒక్కరూ మీ గ్రామంలో సదస్సు నిర్వహించే రోజున అర్జీ పెట్టుకోవాలని తెలిపారు. సదస్సులో రెవెన్యూ అధికారులకు మీ సమస్య ఏదైనా సరే క్లుప్తంగా వివరిస్తే సమస్య ఎలా, ఎప్పుడూ, ఎన్ని రోజుల్లో పరిష్కారం అవుతుందో అనే విషయాలను భూ భారతి చట్టం లో పొందుపర్చిన అంశాలు అన్నీ తెలియజేసి సమస్య పరిష్కరిస్తారని తెలిపారు. జిల్లాలో ఈ నెల 20 వరకు నిర్వహిస్తున్న సదస్సుల్లో భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు. భూ స్వాములతో మాట్లాడుతూ వారి సమస్య విని చట్టం ప్రకారం అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్య కలిగిన ఎవ్వరు అధైర్య పడవద్దని నూతన అర్ ఓ అర్ చట్టం లో ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందనీ సూచించారు. కలెక్టర్ వెంట డిప్యూటీ తహసిల్దార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.





# రియల్ ఎస్టేట్ పుంజుకోవాలంటే ఇవి చేయండి!

- సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ డెవలపర్స్ అసోసియేషన్ లేఖ
- స్థిరాస్తి రంగంలో స్వల్ప, దీర్ఘకాల సుస్థిర ప్రగతికి విధానపరమైన జోక్యం చేసుకోవాలని కోరిన డెవలపర్స్
- హైదరాబాద్ పట్టణ అభివృద్ధి, మాస్టర్‌ప్లాన్‌పై పలు సూచనలు



**తెలంగాణ బ్యూరో జూన్ 10(ప్రజాక్షేత్రం):**

స్థిరాస్తి రంగంలో వృద్ధి, స్థిరత్వాన్ని పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి తక్షణం విధానపరమైన జోక్యం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ డెవలపర్స్ అసోసియేషన్ (టీడీఏ) లేఖ రాసింది.

**పట్టణ అభివృద్ధి, మాస్టర్‌ప్లాన్‌పై పలు సూచనలు**

రాష్ట్రంలోని 4 ప్రధాన స్థిరాస్తి సంఘాల్లో ఒకటైన టీడీఏ ఎప్పటికప్పుడు రియల్ ఎస్టేట్ సమస్యలపై స్పందిస్తూ మాస్టర్‌ప్లాన్, పట్టణ అభివృద్ధిపై హెచ్ఎండీఏ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎంఏయూడీ)కు క్రమం తప్పకుండా సలహాలు, సూచనలు అందజేస్తోంది. రియల్ రంగంలో ప్రస్తుతం నెలకొన్న మందకొడి క్రయ విక్రయాల నేపథ్యంలో మార్కెట్ పరిస్థితులను మెరుగుపర్చడానికి ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తూ, విధానపరమైన జోక్యం అవసరమని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో టీడీఏ అభ్యర్థించింది. హైదరాబాద్ పట్టణ అభివృద్ధి, మాస్టర్‌ప్లాన్‌పై పలు సూచనలు చేసింది. హైదరాబాద్ స్థిరాస్తి రంగం దేశంలోని వివిధ సిటీలతో పోలిస్తే విశ్వసనీయమైనదిగా గుర్తింపు పొందింది. ఇతర నగరాలతో పోలిస్తే ఇప్పటికీ ధరలు అన్ని వర్గాలకు అందుబాటులో ఉన్నాయి. మెరుగైన రోడ్ల అనుసంధానం కల్గిన ప్రాంతాల్లో చదరపు అడుగు ధర రూ.5,000 నుంచి రూ.15,000 వరకు ఉంది. మధ్యతరగతి వర్గాల నుంచి సంపన్నుల వరకు అందరికీ అందుబాటు ధరల స్థాయిలో హైదరాబాద్ ఉండటం గమనార్హం.



**హైదరాబాద్ వైపు ఆసక్తి**

ప్రపంచంలోని చాలా ప్రధాన అగ్రశ్రేణి కంపెనీలకు హైదరాబాద్ నగరంలో ఆఫీస్‌లు ఉండటం, మరిన్ని సంస్థలు తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటుకు ముందుకు వస్తుండటంతో వాణిజ్య నిర్మాణాలకు బాగా ప్రసిద్ధి చెందింది. అద్దెలు సైతం ఇతర సిటీలతో పోలిస్తే తక్కువ కావడంతో చాలా సంస్థలు హైదరాబాద్ వైపు ఆసక్తి చూస్తున్నాయి.

**మౌలిక సదుపాయాలు సమాన స్థాయి ఉంటేనే**

సుస్థిరమైన పట్టణ ప్రణాళిక అంటే పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా మౌలిక వసతులను అభివృద్ధి చేయడం. జనసాంద్రత పెరగని విధంగా మన ప్రణాళికలు ఉండాలి. ఎక్కువ జనసాంద్రత ఫలితంగా దిల్లీ, బెంగళూరు నగరాల్లో అక్కడి నివాసితులు కఠినమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఆయా సిటీల అనుభవాల ఆధారంగా హైదరాబాద్‌లోని నాలుగు వైపులా డెవలప్‌మెంట్ సాగేలా రాష్ట్రప్రభుత్వ విధానాలు ఉండాలి. విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఐటీ ఆఫీస్‌లు నగరానికికి నాలుగు వైపుల ఉంటే నివాసితులకు మౌలిక సదుపాయాలు సమాన స్థాయిలో అందుతాయి.

**హైడ్రా చాలా ముఖ్యం**

హైదరాబాద్ సిటీ క్రమ పద్ధతిలో అభివృద్ధికి, ఆక్రమణల కట్టడికి హైడ్రా వంటి సంస్థ అవసరం. ఎక్కువ వర్షపాతాలతో కాలనీల్లో వరదలను నివారించడానికి మన నీటి వనరులు, వరద కాలువల గరిష్ఠ సామర్థ్యాన్ని పునరుద్ధరించడం అత్యంత ఆవశ్యకం.

**గ్రోత్ కారిడార్ రోడ్లు చేపట్టాలి**

ప్రవాస భారతీయులు దేశాన్ని ఒకటిగా చూస్తున్నారని, భవిష్యత్తులో నెంబరు వన్ సిటీగా ఎదగడానికి అవకాశం ఉన్న నగరాల వైపు వారు దృష్టి పెడుతున్నారని తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీరావు అన్నారు. హైదరాబాద్‌కు ఆ అవకాశం ఉందని, అందుబాటులో 2 నదులతో కావాల్సినంత నీరు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్, ఫ్యూచర్ సిటీ వంటి సానుకూలతలు ఉన్నాయని పేర్కొన్నారు. బ్రాండ్ నెంబర్‌వన్‌గా ప్రమోట్ చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. రియల్ ఎస్టేట్ అభివృద్ధికి, అందుబాటు ధరల్లో ఇళ్ల నిర్మాణానికి దోహదం చేసే గ్రోత్ కారిడార్ రోడ్లను నిర్మించాలని, 158 కి.మీ. ఓఆర్ఆర్ చుట్టూ అటుఇటు రహదారుల నిర్మాణమంటే చాలా నిధులు కావాలని తెలిపారు. ప్రభుత్వం వెచ్చించే పరిస్థితి లేదు కాబట్టి ఫైనాన్స్ సంస్థల తోడ్పాటుతో నిర్మించి ఆ మొత్తాన్ని బిల్డర్ల నుంచి వసూలు చేసుకునే విధానాన్ని ప్రభుత్వం పరిశీలించవచ్చని అన్నారు.

**వాయు కాలుష్యాన్ని పరిష్కరించాలి**

మన దేశంలోనే హైదరాబాద్ నగరం మొదటి స్థానంలో ఉండేందుకు వాయు కాలుష్యాన్ని తగ్గించాలి. వాహన కాలుష్యాన్ని పరిష్కరించాలి. రాబోయే యాభై ఏళ్లకు తగ్గట్టుగా ప్రణాళిక : హైదరాబాద్ నగరం, చుట్టుపక్కల సబర్బన్ ప్రాంత జనాభా ఏడాదికి 3 లక్షల వరకు పెరుగుతోంది. ఈ స్థాయిలో విస్తరిస్తున్న సిటీ, పారిశ్రామిక అవసరాల కోసం తగిన నీటి ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలి. నగరానికి ఇరువైపుల తెలంగాణ రాష్ట్రంలో 2 నదులు ప్రవహిస్తున్నాయి. తాగు, పారిశ్రామిక నీటి అవసరాల్ని నైపుణ్యం ఉన్న ఏజెన్సీలతో అధ్యయనం చేయించాలి. ప్రస్తుతం ప్రతి ఇంటికి సరఫరా సామర్థ్యం, పంపిణీని ఆడిట్ చేయించాలి. రాబోయే యాభై ఏళ్లకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించాలి.

# మెదక్ టౌన్ సిఐగా డి, మహేష్..

- శాంతి భద్రతల పరిరక్షణనే నా ధ్యేయం...
- ప్రజల కోసం ఎప్పుడు పని చేస్తా...
- ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తా....




**మెదక్ (ప్రజాక్షేత్రం) ప్రతినిధి** మెదక్ టౌన్ సిఐగా డి, మహేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మహేష్ మాట్లాడుతూ.. ప్రజల కోసం ఎప్పుడు నేను పనిచేస్తానని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేస్తానని తెలిపారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే 100 డయల్ చేయాలని వారు ప్రజలను కోరారు..

# ధర్మారం లింగారెడ్డి పల్లి గ్రామలలో రేవెన్యూ సదస్సు

**మండల తహసీల్దార్ నిర్మల**

**ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం :**జగదేవపూర్ మండలం ధర్మారం లింగారెడ్డి పల్లి గ్రామలలో మంగళవారం రోజున జగదేవపూర్ తహ సిల్దార్ నిర్మల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నిర్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సు కార్యక్రమని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన్నారు. ధరణి స్థానం లో కొత్త భూమీ హక్కుల రికార్డు భూ భారతి, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ అవకాశం, రీజస్టేషన్ మ్యూటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాఫ్ తయారీ, పెండింగ్ సాధాబైనామా దరఖాస్తులు పరిష్కరం, వారసత్వం గా వచ్చిన భూములకు మ్యూటేషన్ చేసే ముందు నిర్ణత కాలంలో విచారణ, పాసు పుస్తకం లో భూమి పటం, భూ సమస్య పరిష్కారానికి రెండు అంచేల అప్పీల్ వ్యవస్థ, రికార్డు లో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రీజస్టేషన్ లేదా మ్యూటేషన్, కొనుగోలు దానం తనఖా, బదిలీ భాగా పంపకాలు అప్లికేషన్లో డిఎస్ పెండింగ్ ఉన్నవి అసైన్మెంట్ కి సంబంధించినవి ఓ ఆర్ సి లకు సంబంధించిన అప్లికేషన్లు ఇవ్వడం జరిగిందని వాటిని పరిశీలించి న్యాయం చేస్తామని అన్నారు. ధర్మారం అప్లికేషన్ 25, లింగారెడ్డి పల్లి అప్లికిషన్లు 90, కొత్తపేట 86, ఇటిక్యాల 205, మొత్తం అప్లికేషన్లు 671 వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రఘవిరారెడ్డి ఆర్ ఐ అఫ్రీద్, మాజీ సర్పంచి బత్తుల మల్లేశం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తుల క్రాంతి కుమార్, లింగారెడ్డి పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుడు సుధాకర్ రెవెన్యూ సిబ్బంది గ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సామాజిక న్యాయం.. కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్
- దళితులకు మంత్రివర్గంలో పెద్దపీట వేసిన సీఎం రేవంత్ రెడ్డి
- పిసిసి కార్యవర్గంలో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత

**ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్:10**



రాష్ట్రంలో సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల మెప్పు పొందుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ దళితులు, బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తుండగా ఇందుకు ఇటీవల ఏర్పాటు చేసిన మంత్రివర్గం, పిసిసి కార్యవర్గాన్ని ఉదాహరణగా తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో ఒకటి రెండు శాతం ఉన్న కులాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇవ్వగా, అందుకు భిన్నంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దళితులు బీసీలకు పెద్దపీట వేసినట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా చారిత్రాత్మక నిర్ణయాలతో పేద ప్రజల మన్ననలు పొందుతున్న సీఎం రేవంత్ రెడ్డి మరింత ఉత్సాహంతో కొత్త కొత్త పథకాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉచిత బస్సు సౌకర్యం, రూ 500 కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా, పేదలకు ఒకేసారి మూడు నెలల ఉచిత బియ్యం అందజేత వంటి కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి బయట పెడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేక కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత కొత్త కొత్త డ్రామాలకు తెరలేపుతున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నో ఆశలతో నమ్మి ఓటేసిన గజ్వేల్ ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్ తన పార్టీ ఎమ్మెల్యే చనిపోతే మాత్రం పరామర్శకు వెళ్లినట్లు వివరించారు.



# పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

**గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మాడ్గురి నర్సింహా ముదిరాజ్**

**ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్:10** ప్రపంచ పర్యావరణ దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు గజ్వేల్ బిజెపి నాయకులు అమ్మ పేరు తో ఒక మొక్క నాటడం జరిగింది. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని అర్అడ్అర్ కాలనీ పల్లెపహాడ్ లో గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మాడ్గురి నర్సింహా ముదిరాజ్ మాతృమూర్తి లక్ష్మమ్మ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాలా వెంకట్ రెడ్డి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మాడ్గురి నర్సింహా ముదిరాజ్ మాట్లాడుతూ.. జాతీయ వన మహోత్సవం సందర్భంలో ప్రధాని మాటలు, వారి స్పూర్తితో మేము సైతం మొక్కలు నాటడం జరిగింది. సమిష్టి కృషితోనే పర్యావరణ సంరక్షణ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్, ఉపాధ్యక్షులు మైస విజయ్ కుమార్, యువ మోర్చా నాయకులు రాజేశ్వర్ చారి, సందరి రాజు, బూత్ అధ్యక్షులు గుప్తా రామ కృష్ణ, మహిళా మోర్చా నాయకురాలు శివలింగం వినోద తదితరులు పాల్గొన్నారు.

# సమన్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

**దళితులకు మంత్రివర్గంలో పెద్దపీట వేసిన కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర మాజీ ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి.**

**ప్రజాక్షేత్రం సిద్ధిపేట:** సామాజిక సమన్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాష్ట్ర మంత్రివర్గంలో దళితులకు సముచిత స్థానం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు రాష్ట్ర మాజీ ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ.. గత పది ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ మంత్రివర్గంలో మహిళలకు, దళితులకు కానీ సముచిత స్థానం కల్పించకుండా అన్యాయం చేసిందని, కాంగ్రెస్ హయాంలో బీసీలు, దళితులతో పాటు అన్ని వర్గాలకు సమన్యాయం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కలిముద్దీన్, ఎల్లం, మేరుకు రాజు నలుగురు పాల్గొన్నారు.






# పూనకాలు తెప్పిస్తున్న అఖండ 2 టీజర్

**ఇదే నిజం, సినిమా బ్యూరో:** ప్రముఖ హీరో బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్ లో తెరకెక్కుతున్న అఖండ 2 సినిమాకు సంబంధించిన టీజర్ ను సోమవారం విడుదల చేశారు. నేడు బాలకృష్ణ బర్త్ డే. ఈ సందర్భంగా ఈ టీజర్ ను విడుదల చేసినట్లు మూవీ టీమ్ తెలిపింది. ఈ టీజర్ ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించేలా ఉంది. తనదైన శైలిలో డైలాగులు చెబుతూ బాలయ్య అదరగొట్టేశారు. 'నా శివుడి అనుమతి లేనిదే.. ఆ యముడు కన్నెత్తి చూడడు.. నువ్వు చూస్తావా..' అంటూ డైలాగులతో దుమ్ములేపాడు. ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ గా పని చేస్తున్న తమన్ తన ప్రతిభను మరోసారి చూపించాడు. ఈ టీజర్ లో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ తో మరోసారి అదరగొట్టేశాడు. టీజర్ చూసిన అభిమానులు ఈ సినిమాపై అంచనాలు మరింతగా పెంచేశారు. ప్రస్తుతం నెట్టింట ఈ టీజర్ హల్ చల్ చేస్తోంది.


# రామ్ చరణ్‌తో త్రివిక్రమ్ ప్రాజెక్టు..?

**ఇదే నిజం, సినిమా బ్యూరో:** టాప్ డైరెక్టర్లలో ఒకరైన ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ త్రివిక్రమ్ ఒకరు. ఆయన ఏ సినిమా తీసినా అభిమానుల్లో భారీ అంచనాలు ఉంటాయి. ఆయన ఇప్పుడు అల్లు అర్జున్ తో ఒక సినిమా చేయాల్సి ఉండగా, దానికి కొద్ది రోజులు పాటు బ్రేక్ పడేలా కనిపిస్తుంది. ప్రస్తుతం బన్నీ అట్లీతో చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత త్రివిక్రమ్ – అట్లీ మూవీ సెట్స్‌పైకి వెళ్లనున్నట్టు తెలుస్తుంది. ఈ గ్యాప్‌లో హారిక హాసిని బ్యానర్ లో వెంకీతో త్రివిక్రమ్ ఓ సినిమా ప్లాన్ చేసుకున్నారనే చర్చ జోరుగా వినిపిస్తోంది. ఈ క్రమంలో రామ్ చరణ్ తో మరో ప్రాజెక్టు చేయొచ్చనే టాక్ కూడా వినిపిస్తోంది. ముందుగా ఈ ప్రాజెక్టునే స్టార్ట్ చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఈ విషయమై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# విమానంలో హీరోను చూసి ఏడ్చిన యువతి

**ఇదే నిజం, సినిమా బ్యూరో:** తెలుగు సినిమాల్లో హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించి తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న హర్షవర్ధన్ రాణే, బాలీవుడ్ లోనూ రాణిస్తూ హీరోగా ఓ వెలుగు వెలుగుతున్నాడు. అయితే హర్షవర్ధన్ రాణే ఫ్లైట్‌లో ప్రయాణిస్తున్నప్పుడు ఆయన అభిమాని అయిన ఓ యువతి వెక్కి వెక్కి ఏడ్చింది. ఎయిర్ హోస్టెస్‌లు ఆ యువతిని ఓ దార్చేందుకు ఎంతగా ప్రయత్నించినా, ఆమె మాత్రం ఎమోషనల్ అవుతూనే ఉంది. ఇది గమనించిన రాణే వెంటనే తన అభిమాని దగ్గరకి వచ్చారు. దీంతో ఆ యువతి అతడితో మాట్లాడుతూ.. ప్రజలు ఒకరి కోసం ఎలా ఏడుస్తారో అనుకునేదని, కానీ తాను ఇప్పుడు చాలా సంతోషంగా ఉండడంతో ఏడుపొస్తుందంటూ పేర్కొన్నది. తాను మీ సినిమా చూసినప్పటి నుండి మీరే నాకు అత్యంత ఇష్టమైన వ్యక్తిగా మారాను అని హర్షవర్ధన్ పై అభిమానం చాటుకుంది. ఆ సమయంలో హర్షవర్ధన్ .. దేవుడు నిన్ను దీవించుగాక, నేను నిన్ను గర్వపడేలా చేస్తానని ఆశిస్తున్నాను అంటూ రాణే అన్నాడు. ఈ వీడియో నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది.





# అనుకున్న తేదీకే 'తమ్ముడు' విడుదల

**ఇదే నిజం, సినిమా బ్యూరో:** ప్రముఖ హీరో నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'తమ్ముడు' చిత్రానికి సంబంధించిన మరో అప్డేట్ వచ్చేసింది. ఈ చిత్రాన్ని 2025 జులై 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం విధితమే. అయితే, విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' కూడా జులై 04న రానుండటంతో ఈ సినిమా వాయిదా పడుతుందని అంతా భావించారు. కానీ, ఈ వార్తలకు చెక్ పెడుతూ తాజాగా అనుకున్న తేదీకే ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ ట్రైలర్‌ను జూన్ 11న విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియా వేదికగా తెలిపింది. వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా, కన్నడ నటి సప్తమి గౌడ హీరోయిన్ గా నటిస్తుంది. దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు. లయ, వర్ష బొల్లమ్మ, స్వశిక, సౌరభ్ సచ్‌దేవా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330